# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

18.10.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 118 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana





## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## ఆశన్న సహా 208 మంది మావోయిస్టుల లొంగుబాటు

### ఛత్తీస్‌గఢ్ సీఎంకు ఆయుధాలు అప్పగింత



- మల్లోజుల లొంగిపోయిన మరుసటి రోజే నిర్ణయం
- ఆశన్న అసలు పేరు తక్కళ్లపల్లి వాసుదేవరావు
- స్వస్థలం ములుగు జిల్లా నర్సింగాపూర్
- 40ఏండ్లు అజ్ఞాతంలో గడిపిన ఆశన్న

02



## పీఎం జన్‌మన్‌లో మూడో ర్యాంకు

- అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ప్రభుత్వం తరఫున స్వీకరించిన సెక్రటరీ కోఆర్డినేషన్ గౌరవ్

04



## ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

02

హైకోర్టుకు వివరించిన ఈసీ తరఫు లాయర్



## 110 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

- ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

04

# బంద్ ఫర్ జస్టిస్

### బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ నేడు రాష్ట్ర బంద్



■ బీసీ సంఘాలకు అన్ని పార్టీల మద్దతు ■ బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

**హైదరాబాద్, అక్టోబరు 17:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌కూ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

మిగతా 2 లో

## ఆ పాపం బీజేపీదే

- బీసీ బిల్లును అడ్డుకోవడం వల్లనే బంద్
- దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- బీజేపీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్



02

## బీసీ బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

02

ఆర్. కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి






## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

- అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ
- మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్

02

## అద్దె ఇంటి బాత్రూమ్‌లో సీక్రెట్ కెమెరా!

హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన!



02

## భూపరిపాలనలో మరో ముందడుగు



- ప్రతి మండలానికి లైసెన్స్‌డ్ సర్వేయర్లు
- రేపు సీఎం చేతులమీదుగా లైసెన్సుల పంపిణీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

03

## కేంద్రమే కొంటుంది

- సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

03



## రాష్ట్రంలో గన్ కల్చర్



- పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
- రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు


03

## రూ.1.40 లక్షలు



- భగ్గుమంటున్న బంగారం ధరలు
- రోజురోజుకూ పెరుగుదల
- ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర

02



## అఫ్గాన్, భరత్‌తో యుద్ధం చేస్తాం

- మరోమారు మాటలు తూలిన పాక్ రక్షణ మంత్రి

04

భారత్‌కు అఫ్గాన్ చేరువ కావడాన్ని పాక్ జీర్ణించుకోవడం లేదు. అవసరమైతే ఈ రెండు దేశాలతో ఏకకాలంలో యుద్ధం చేస్తామని మరోమారు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాటలు తూలారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# ఆశన్న సహా 208మంది మావోయిస్టుల లొంగుబాటు

- మల్లోజుల లొంగిపోయిన మరుసటి రోజే నిర్ణయం
- ఆశన్న అసలు పేరు వాసుదేవరాలు
- స్వస్థలం ములుగు జిల్లా నర్సింగాపూర్
- 40ఏండ్లు అజ్ఞాతంలో గడిపిన ఆశన్న




**రాయపూర్, అక్టోబర్ 17:** మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా


## అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ

## మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్



**నల్లగొండ, అక్టోబర్ 17:** మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు. ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.


# అద్దె ఇంటి బాత్రూమ్‌లో సీసీ కెమెరా!



**హైదరాబాద్, అక్టోబర్17:** హైదరాబాద్ జవహర్ నగర్‌లో అద్దె ఇంటి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన ఘటన పెనుదుమారం రేపుతోంది. ఇంటి ఓనర్, ఎలక్ట్రీషియన్ కలిసి అశ్లీల వీడియోలను చూసేందుకు ప్లాన్ చేసిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. అద్దెకు ఇచ్చిన ఇంట్లోని బాత్‌రూం బల్బ్ హోల్డర్‌లో సీక్రెట్ కెమెరాను అమర్చాడు ఇంటి యజమాని. ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత స్నానం చేస్తున్న దృశ్యాలను రికార్డ్ చేశాడు. సీక్రెట్ కెమెరాను అద్దెకు ఉంటున్న వారు గుర్తించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. జవహర్‌నగర్‌లోని అశోక్ యాదవ్ ఇంట్లో దంపతులు అద్దెకు ఉంటున్నారు. ఈ నెల 4న బాత్రూంలోని బల్బ్ పనిచేయడం లేదని ఇంటి యజమానికి తెలపడంతో ఎలక్ట్రీషియన్ ద్వారా బల్బ్ రిపేర్ చేయించాడు. ఈ నెల 13న బాత్రూంలోని బల్బ్ హోల్డర్ నుంచి స్క్రూ పడిపోయిందని వివాహిత భర్త గమనించి దానిని పరిశీలించాడు. లోపల లైట్ వేసి చూడగా.. కెమెరా ఉన్న విషయం తెలిసింది. దీనిపై ఇంటి యజమానిని నిలదీయగా.. తిరిగి వారినే బెదిరించాడు. దీంతో చివరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

## హైకోర్టుకు వివరించిన ఈసీ తరపు లాయర్




**హైదరాబాద్, అక్టోబరు 17:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఈక్రమంలో ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు 2 వారాల గడువు ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్ర బంద్



మొదటి పేజీ తరువాయి

బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

## ఆర్. కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 17:** బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.



# ఆ పాపం బీజేపీదే

## బీసీ బిల్లును అడ్డుకోవడంవల్లనే బంద్

## బంద్‌కు పూర్తి బాధ్యత బీజేపీదే

## దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

## బీజేపీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్



**ఖమ్మం, అక్టోబర్ 17:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. రాష్ట్ర బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం.

# రూ.1.40 లక్షలు

## భగ్గుమంటున్న బంగారం ధరలు

## అందనంతగా రోజురోజుకూ పెరుగుదల

## ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర

**హైదరాబాద్, అక్టోబర్ 17:** బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ. 1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశికి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ. 3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ. 1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ. 1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 18 అక్టోబర్ 2025 కరీంనగర్


# పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

- సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్17 :** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ. 8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ప్లాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ప్లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# భూపరిపాలనలో మరో ముందడుగు

**ప్రతి మండలానికి లైసెన్స్‌డ్ సర్వేయర్లు**

**రేపు సీఎం చేతులమీదుగా లైసెన్సుల పంపిణీ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 17 :** తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి, రాష్ట్రంలో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇప్పటికే గ్రామపాలనాధికారులు ( జీపీవో)ను అందుబాటులోకి తీసుకురాగా తాజాగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సులభంగా భూ సేవలు అందేలా ప్రతి మండలానికి కనీసం 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రేపు(ఆదివారం) శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే మ్యాప్‌ను జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 350 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారని అన్నారు. శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూశాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్‌కుమార్, సర్వే విభాగం కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంత్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచన మేరకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావడానికి దరఖాస్తులను ఆహ్వానించగా, పది వేల మంది దరఖాస్తు చేసుకోగా తొలివిడతలో 7వేల మందికి శిక్షణ ఇచ్చామని, ఇందులో 3465 మంది అర్హత సాధించారని తెలిపారు. భూ విస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. రెండవ విడతలో మరో మూడు వేల మందికి ఆగస్టు 18వ తేదీ నుంచి శిక్షణను ప్రారంభించామని, ఈనెల 26వ తేదీన జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని, వీరి సేవలు కూడా డిసెంబర్ రెండవ వారం నాటికి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో జీపీవోలు, ఇప్పుడు ప్రతి మండలంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు – ఈ రెండు చర్యలతో ప్రజలకు అవసరమైన భూ సంబంధిత సేవలు అందేలా వ్యవస్థను పటిష్టం చేయడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. భూమి రికార్డులు స్పష్టంగా ఉండేలా, ప్రజలకు ఇబ్బంది లేకుండా, అవినీతి లేని సేవలు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# రాష్ట్రంలో గన్ కల్చర్

**పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు**

**రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్, అక్టోబర్ 17:** రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదిరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని అన్నారు. హ్యామ్ మోడల్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని హెచ్చరించారు. హ్యామ్ మోడల్ బోగస్ అని.. కమిషన్లు దండుకోవటానికే ఈ మోడల్ తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీపావళికైనా హామీలు అమలు చేస్తారని ఎదురుచూసిన ప్రజలకు మళ్లీ నిరాశే ఎదురైందని మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో ఫారెక్స్ సంస్థలపై ఈడీ దాడులు

**హైదరాబాద్,అక్టోబర్17:** నగరంలోని విదేశీ నగదు మార్పిడి (ఫారెక్స్) సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (అధికారులు దాడులు నిర్వహించారు. ఆర్‌బీఐ లైసెన్స్ లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులపై ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫోరెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో ఆర్‌బీఐ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ ఆయా సంస్థల్లో అవకతవకలు బయటపడ్డాయి. దీంతో ఈడీ కూడా దాడులు చేసింది. అయితే, ఆర్‌బీఐ అనుమతి లేకుండానే బోగస్ పత్రాలతో సంస్థలు నడిపిస్తున్నట్టు బయటపడింది. ప్రిజం ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విక్టరీ ఫారెక్స్, ట్రావెల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, డిజిటల్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి కొన్ని సంస్థలు... అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఆయా సంస్థలు ఫెమా నిబంధనలు ఉల్లంఘించాయని ఈడీ పేర్కొంది. ఈ మేరకు దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్‌లు రూ. 11.99 లక్షల నగదు, రూ. 26.77 లక్షల విదేశీ మారకం స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

# భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

**ఐఎఎస్‌లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేత**




**హైదరాబాద్,అక్టోబరు 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్‌ను కొనుగోలు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సర్వే నెంబర్ 194, 195 భూదాన్ భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసి అన్యాక్రాంతం చేశారంటూ పిటిషనర్ తరపున లాయర్ హైకోర్టు వాదించారు. అయితే పిటిషనర్ వాదనలను ధర్మాసనం ఏకిభవించలేదు. ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్లు , ఇంటర్‌లోక్యుటరీ అప్లికేషన్ పిటిషన్లు కూడా హైకోర్టు కొట్టి వేసింది. మరోవైపు భూదాన్ భూముల వ్యవహారంలో ప్రధాన కేసు విచారణ మాత్రం కొనసాగుతూనే ఉంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ప్లాట్లుగా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం ప్రస్తుతం హైకోర్టు(÷ఃగ్గ÷జీనిణజీనిజీ ఊతిణర అనీబీసబి) కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు.. గతంలో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు.

# రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

**ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా**

**హైదరాబాద్, అక్టోబరు 17:** హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ. 110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

# అటవీ అధికారులపై గిరిజనుల దాడి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

# నవీన్ యాదవ్ నామినేషన్

**యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్**



**హైదరాబాద్, అక్టోబరు 17:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్‌కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

# నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి

**ఆపరేషన్ థియేటర్‌లో విగతజీవిగా ఉండగా గుర్తింపు**

**హైదరాబాద్, అక్టోబర్ 17 :** నగరంలోని నిమ్స్ ఆసుపత్రి అనస్థీషియా వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి తీవ్ర కలకలం రేపుతోంది. మృతుడు బీఎస్సీ నర్సింగ్ చేస్తున్న నితిన్‌గా గుర్తించారు. గురువారం విధులకు హాజరైన నితిన్.. శుక్రవారం ఉదయం ఆపరేషన్ థియేటర్లో విగతజీవిగా పడి ఉన్నాడు. ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన విద్యార్థి నిమ్స్‌లో న్యూరో సర్జరీ ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా టెక్నీషియన్‌గా ఉన్నారు. నిమ్స్‌లోనే బీఎస్సీ నర్సింగ్ చేస్తున్నాడు. అయితే మరికొద్ది రోజుల్లో ఇంటర్నెట్ షిప్ పూర్తవుతుందనుకున్న సమయంలో నితిన్ ఇలా చనిపోవడం సహచరులను షాక్‌కు గురిచేసింది. బోరబండలోని గవర్నమెంట్ హాస్టల్లో ఉంటూ నిమ్స్‌లో నితిన్ ఇంటర్న్ షిప్ చేస్తున్నాడు. అయితే రాత్రి విధులకు హాజరైన నితిన్ అర్ధరాత్రి కనిపించకుండాపోయాడు. ఉదయానికి ఆపరేషన్ థియేటర్‌లో డోర్ వెనకాల అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. నితిన్‌ను గమనించిన హౌస్ కీపింగ్ సిబ్బంది వెంటనే నిమ్స్ సిబ్బందికి తెలియజేశారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఘటనా స్థలి నుంచి తరలించారు. కాజ్ ఆఫ్ డెత్‌పై పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించడం మొదలుపెట్టారు. నితిన్ ఆఖరి సారిగా ఎవరితో మాట్లాడాడు అనే దానిపై అతడి ఫోన్ కాల్ డేటాను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు నితిన్ మృతిపై నిమ్స్ యాజమాన్యం కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
4 కరీంనగర్ శనివారం 18 అక్టోబర్ 2025

## సంపాదకీయం



# కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసుకుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్‌ఎస్ అవినీతి గురించి తిట్టి పోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నా యి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీ తిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమ స్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరి గింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరు కుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుం బం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీని వాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అను మానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయటపడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విబేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి మంగళవారం రాత్రి కొండా నివాసానికి పోలీసులను ఉసిగొల్పినట్టు స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా అనేక విధాలుగా అవినీతి గుప్పుమంటోంది. కెసిఆర్‌ను తిట్టిపోస్తూ ...వీరు కూడా అలాగే తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటీజుల లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదని బిఆర్‌ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

# అఫ్ఘాన్, భరత్‌తో ఏకకాలంలో యుద్ధం చేస్తాం

● మరోమారు మాటలు తూలిన పాక్ రక్షణ మంత్రి



**ఇస్లామాబాద్, అక్టోబర్ 17:** ఆపరేషన్ సిందూర్‌లో చావుదెబ్బతిన్నా పాక్ బుద్ధి మారడం లేదు. ప్రేలాపనలు ఆగడగం లేదు. అఫ్గాన్‌తో సరిహద్దె సమస్య, భారత్‌కు అఫ్గాన్ చేరువ కావడాన్ని పాక్ జీర్ణించుకోవడం లేదు. అవసరమైతే ఈ రెండు దేశాలతో ఏకకాలంలో యుద్ధం చేస్తామని మరోమారు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాటలు తూలారు. ఈ రకంగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనకు దిగింది. అఫ్గానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేశారు. తాలిబన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ..ఖ్వాజా ఆసిఫ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్న ఎదురుకాగా...అవును.. దానిని కొట్టిపారేయలేం. ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను అని చెప్పనంటూ భారత్ గురించి నోరుపారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. వారివల్ల పాక్‌కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దాంతో ఇరువైపులా ప్రాణనష్టం సంభవించింది. పాక్‌పై దాడులు ప్రారంభమైనపుడు అఫ్గాన్ విదేశాంగ మంత్రి దిల్లీలోనే ఉన్నారని, భారత ఆదేశాల మేరకే తమపై దాడులు జరిగాయని పాక్ ఆరోపిస్తోంది. భారత్ తరపున అఫ్గానిస్థాన్ తమపై పరోక్షయుద్ధం చేస్తోందని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఆరోపణలు చేశారు. వీటికి భారత్ ప్రభుత్వం గట్టిగా కౌంటర్ ఇచ్చింది. పాక్ ఉగ్రవాద సంస్థలకు ఆతిథ్యమిచ్చి వారి కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగువారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటు. అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాలపై సార్వభౌమత్వాన్ని చెలాయించడం పాక్‌కు కోపం తెప్పిస్తోందని భారత విదేశాంగశాఖ మండిపడింది.

# తిరుమల లడ్డూ ధరల పెంపు అబద్ధం

కొందరు కావాలనే అసత్యప్రచారాలు

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల, అక్టోబరు 17:** శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అబద్ధాలు ప్రచారం చేయడంపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రతో ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. లడ్డూ ప్రసాదం ధరల పెంపు వార్తలు పూర్తి అసత్యాలని, ఆధారాలు లేనివని ఆయన ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ బలోపేతం ● కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచడానికి దాదాపుగా 20 వేల కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగదారుల భద్రత కోసం సంచార్ సాతి యాప్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. టెలికాం వినియోగదారులన్న ÷నాన్షియల్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం

2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం

భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం



**వాషింగ్టన్, అక్టోబర్ 17:** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠిన తరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.




# పీఎం జన్‌మన్‌లో తెలంగాణకు మూడో ర్యాంకు

అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రభుత్వం తరఫున స్వీకరించిన సెక్రటరీ కోఆర్డినేషన్ గౌరవ్

**ఢిల్లీ, అక్టోబర్ 17 :** ప్రధాన మంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ రాష్ట్రం ఉత్తమ ప్రతిభ కనబర్చి.. అవార్డులు సాధించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా తెలంగాణ ప్రభుత్వం తరఫున సెక్రెటరీ కోఆర్డినేషన్ డా. గౌరవ్ ఉప్పల్ అవార్డులను స్వీకరించారు. అక్టోబర్ 17న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఆది కర్మయోగి జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామ స్థాయి అధికారులను రాష్ట్రపతి సత్కరించారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి సన్మాన కార్యక్రమం జరిగింది. గిరిజన సాధికారత కార్యక్రమాలు – పీఎం-జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్, జనభాగిరధి, ధర్తి ఆబా జన్ భగీదరి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మంత్రిత్వ శాఖలు, అధికారులకు భారత రాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేశారు. ప్రధాన మంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ ఉత్తమ పనితీరు కనబరిచింది. జాతీయ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా గిరిజన సమూహాలకు న్యాయం చేయడం, వారు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేసి.. మూడో స్థానంలో నిలిచింది. అలాగే.. తెలంగాణలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ పి.విని సూపర్ కోచ్‌లు/రాష్ట్ర మాస్టర్ ట్రైనర్‌లలో ఒకరిగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.గౌరవ్ ఉప్పల్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు జితేష్ వీ పాటిల్, వెంకటేశ్ ధోత్రే, ఆదిలాబాద్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మత్, ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, ట్రైబల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌డైరెక్టర్ సముజ్వల పాల్గొన్నారు.

**బెస్ట్ పెర్ఫార్మర్స్ స్క్రీన్ డిస్‌ప్లే..**

1. ఆదికర్మయోగి అభియాన్ - ఆదిలాబాద్, నల్గొండ, ములుగు, కొత్తగూడెం
2. ఉత్తమ ప్రదర్శన సూపర్ కోచ్/రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ - డాక్టర్ కీర్తి
3. ధార్తీ అభా జనభాగిదారి అభియాన్ - ఆదిలాబాద్, ఆసిఫాబాద్

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 18 అక్టోబర్ 2025 కరీంనగర్ 5





## నేను కొత్తగొచ్చిన.. ఇక్కడి విషయాలింకేం తెలీవు

**మున్సిపల్ కమిషనర్ రవిందర్**

నేను ఇటీవలే కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన. ఇప్పుడిప్పుడే గందరగోళంగా తయారైన శాఖల వింగ్ లను సెట్ రైట్ చేసే పనిలో ఉన్న. మహిళా కార్మికులపై 'లైంగిక వేధింపుల' ఇష్యూ నా దృష్టికి ఇంకా రాలేదు. అయినా.. మేనేజర్‌ను.. సానిటరీ ఇన్స్పెక్టర్‌లను కాకుండా నా తరహాలో ప్రతీ మహిళా కార్మికురాలిని.. ఇంకా ఇతర కార్మికులను.. నా దైన శైలిలో విచారణ చేపడతా.. ఇది ఉట్టి ముచ్చట కాదు.. బాధ్యులపై 'చట్టరీత్య చర్యలు' కూడా ఉంటాయి. బాధితుల జోలికే కాదు.. ఇంకెవ్వరూ ఇలాంటి పనుల గురించి ఆలోచన కూడా రాకుండా బాధ్యత తీసుకుంటా.. ప్రామిస్.!

బతుకు దెరువు కోసం వాళ్లంతా పొట్టచేతవట్టుకుని 'బల్దియా'లో పని చేసేందుకు వచ్చారు.! పట్టణ ప్రజలు 'తినిపడుకుని.. తెల్లవారి నిద్ర లేచే'లోపే వీధులన్నీ ఊడ్చి 'శుభ్ర'పరిచే మున్సిపాలిటీ 'పారిశుద్ధ్య మహిళా కార్మికులు' వారు.! ప్రతిరోజూ తెల్లవారుజామున 'వారి రెక్కాడితే గానీ.. డొక్కాడని' కడు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన 'తాత్కాలిక సిబ్బంది'! తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటి ఉద్యోగస్తులు.! తమపై జరుగుతున్న 'అన్యాయాలు.. ఆకృత్యాలు.. దారుణాలు.. లైంగిక వేధింపుల' గురించి ఎవరికి చెప్పుకున్నా తమకే ఎఫెక్ట్ అవుతుందని ఆ 'నిర్భాగ్యులు 'కుమిలి'పోతున్నారు.! మింగలేక ..కక్కలేక ఆ నిస్సహాయులు 'కొందరి' నిర్వాకం వల్ల 'కమిలి'పోతున్నరు.! ఇక సహనం కోల్పోయిన బాధితులు 'నేటి సాక్షి'ని ఆశ్రయించారు.! గత ఆరేళ్లుగా 'మహిళా పారిశుద్ధ్య కార్మికుల'పై 'పెత్తనం' చెలాయిస్తున్న 'ఫోర్ మెన్ల' ఆకృత్యాలు - లైంగిక వేదింపులపై 'నేటి సాక్షి-ప్రత్యేక కథనం.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

# కోరుట్ల 'మురికి-పాలిటి'లో 'లైంగిక' వేధింపుల కలకలం!?

## ఇంతకీ ఏం జరిగిందంటే.?

కోరుట్ల 'మురికి'పాలిటీలో 200మంది మహిళా పారిశుధ్య కార్మికురాళ్లు 'తాత్కాలిక' ఉద్యోగులుగా పనికి కుదిరారు. వీరి పని అంతర్గత రోడ్లు ఊడ్చడం.. ప్రధాన రహదారిపై 'దుబ్బ' కొట్టడం.. మురికి కాలువల్లోంచి 'బురద'ను తొలగించడం.! వీరికి పని అప్పగించి.. దగ్గర నుంచి పని చేయించేందుకు నలుగురు 'జవాన్'లు కూడా ఉంటారు. వీరూ 'తాత్కాలికులే'.! కానీ, వీరు 'పర్మినెంట్' సర్కారు ఎంప్లాయిస్‌లాగా 'పెత్తనం' చెలాయి స్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అవి ఎంతలా ఉన్నాయంటే 'పచ్చి బూతులతో' హాజరు వేసుకోవడం నుంచి మొదలుకుని 'తెల్లవారుఝామున-చీకటి ప్రాంతాల్లో లైంగికంగా వాడుకునేంత' వరకు చేరుకుంది.? పట్టణ శివరు ప్రాంతాల్లో నివాసముండే అత్యంత నిరుపేద మహిళలు కాబట్టే తాము ఏం చేసినా.. ఎంత బెదిరించి లొంగదీసుకున్నా 'కౌన్ హై.. కొడుకుల్లేరన్న' ధీమాతో 'ఆ ఆడవారిని' ఇష్టారీతిన ఆడేసుకుంటూ - వాడేసుకుంటున్న వారి రహస్య 'లీలలు' ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తున్నాయి.!

### 'బాధ్యత మరిచిన' బల్దియా అధికారులు'

'స్వచ్ఛ భారత్-స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు - రివార్డులు' పొందుతున్నామని జబ్బలు చరుచుకుంటున్న కోరుట్ల మున్సిపాలిటీ అధికారులు.. ఒక్కసారి 'మన వీపు' ఎంత శుభ్రంగా ఉందో కూడా అప్పుడప్పుడు గమనించుకోవాలి.! పట్టణంలో 'మురికి'ని తొలగించి అవార్డులు పొందుడే గాదు..ఆ 'మురికి'ని తొలగించే 'పారిశుధ్య మహిళా కార్మికురాళ్లు' ఎంత 'భద్రం'గా ఉన్నారో కూడా చూసుకోవాలి కదా.? 'పేనుకు 'పెత్తనం' ఇస్తే..నెత్తంతా కొరికిందట'న్న సామెత లాగా..సాటి మహిళా కార్మికురాళ్లపై 'లైంగిక వేధింపుల'కు పాల్పడుతున్న 'చెత్త-సిబ్బందిలో-కొందరు' తమ 'చెత్త'బుద్ధిని ప్రదర్శిస్తున్న తీరు కలకలం రేపుతోంది.!

### మూడు నెలలుగా 'ఆమెకు-లైంగిక వేధింపులు'.?

ఆమెకు 33 ఏళ్లు..వివాహిత.! తన కుటుంబం కోసం 'బల్దియా'లో పారిశుధ్య పనికి కుదిరింది.అయితే అందరిలానే రోజూ తెల్లవారుజామునే 4 గంటలకు డ్యూటీకి వస్తుంది.ఆమెకు పట్టణంలో పని చెప్పకుండా..ఉద్ధ్యేశ్య పూర్వకంగా.. 'ప్లాన్'లో భాగంగానే శివారు ప్రాంతాల్లో.. చీకటి ఏరియాల్లో 'ఊడ్చే పని' చెబుతూ డ్యూటీలు వేస్తున్నారు. అక్కడ ఈ 'పెత్తనం' చెలాయించే వారిలో 'ఒకరు' ఆమెను తనతో 'పడుకో'మని వేధింపులు మొదలెట్టారు. తాను అలాంటి దాన్ని కాదని.. ఈసడించుకున్నా.. వినకుండా వెంటపడుతూనే ఉన్నాడు. ఇతనికి తోడుగా 'మరో పెత్తనం' చెలాయించే 'మన్మథుడు' జతకట్టాడు. అతనూ ఇదే విధంగా 'టార్చర్' షురు చేయడంతో ఆమె సహనం కోల్పోయేదాకా పరిస్థితి వచ్చింది.! పడుకుంటవా.? ఉద్యోగం పోగొట్టుకుంటావా.? అంటూ మరింత వేధింపులు ఎక్కువ చేయడం మొదలైందని సమాచారం.!

### సహనం నశించి.. దుమ్ము దులిపి..

సదరు 'లైంగిక వేధింపుల బాధితురాలు' తన సహనం పూర్తిగా కోల్పోయింది. తెల్లవారుజామున 4 గంటల సమయంలో.. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 'హాజరై'న సాటి 200మంది పారిశుద్ధ్య సిబ్బంది ముందు 'పెత్తందార్ల'ను దుమ్ముదులి పిడిసిపెట్టింది.! అందరి ముందూ తనను 'లైంగికంగా వేధిస్తున్నారని' రోదిస్తూ నిలదీసింది. ఇదే.. మేం ఇప్పుడు చేస్తున్న పనిలో..మీ అమ్మా-భార్యా-పిల్లల్ని కూడా చేర్పించి వారిని కూడా ఇదే తరహాలో 'పచ్చి బూతులను' తిట్టగలవా? పడుకోమని వేధించగలవాంటూ 'కడిగి' పారేసింది.! అక్కడే ఉన్న 'శానిటరీ' అధికారులు 'ఈ-పెత్తందార్ల'ను ఎందుకు.? పల్లెత్తు మాట అనకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరికి కూడా మాలాంటి 'నోరు మెదపని-ఆడ కార్మికులపై' కన్నుందని బాధిత మహిళా సిబ్బంది ఆరోపిస్తున్నారు పేరు చెప్పని 'మరికొందరు-బాధితులు'.! తాము 'వారి దగ్గర పడుకోకపోతే' చేస్తున్న ఉద్యోగం' ఊడగొట్టిస్తామని బెదిరించి 'లొంగదీసుకున్నారని' కన్లనీళ్ల పర్యంతమయ్యారు. ఇంత గొడవ జరుగుతున్నా.. ఈ 'పెత్తనం'చెలాయించే 'మన్మథులను' ఏం అనకుండా.. **ఛల్.! నడుంద్రి..నడుంద్రి.. పనికి.. ఇదువర్దాక 'పెట్టిన సొల్లు'మస్తైంది.. ఛల్.!** అంటూ 'సాఫ్-సఫాయ్' పనికి పంపారే గానీ.. 'లైంగిక'వేధింపుల కారకులను మాత్రం ఏమీ అనకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోందంటున్నారు.!

## మూడు నెలలుగా 'ఓ మహిళా కార్మికురాలి'పై 'చెత్త'సిబ్బంది వేధింపులు?

- 200 మంది పారిశుద్ధ్య కార్మికుల ముందు.. 'దుమ్ముదులిపిన' బాధిత కార్మికురాలు?
- 'శానిటరీ' అధికారులకు చెప్పినా 'లైట్'తీసుకుంటున్న వైనం?
- కారకులను 'దేహశుద్ధి' చేస్తానన్న భర్తను వారించిన 'బాధితురాలు'
- మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన 'లైంగిక వేధింపుల బాధితురాలు'?
- చూద్దామంటూ.. ఎలాంటి 'చర్యలు' తీసుకోకుండా దాటవేసారంటూ ఆవేదన
- బతుకుదెరువు పోతుందన్న భయంతో కుమిలిపోతున్న మరికొందరు 'బాధితులు'
- ఇదే అలుసుగా 'పేట్రేగి' పోతున్న మున్సిపల్ 'చెత్త-ఫోర్ మెన్లు?
- 'పచ్చి బూతులతో' పిలుస్తూ హాజరు తీసుకుంటారని ఆరోపణలు
- నిబంధనలకు విరుద్ధంగా.. 'లైంగిక' చర్యలకు అవకాశం కలిగేలా తెల్లావారుఝామున 'డ్యూటీలు'?



### 'దేహశుద్ధి' చేస్తానన్న భర్తను వారించి.. కమీషనర్ దృష్టికి..

తనను నిత్యం 'లైంగికంగా వేధిస్తూ.. 'పెత్తనం' చెలాయించే వారిని పట్టుకుని 'దేహశుద్ధి' చేస్తానన్న భర్తను వారించిన 'బాధితురాలు'..అదేరోజు మున్సిపల్ కమిషనర్ ముందు తన గోడును వెళ్లబోసుకుంది.! తనలాగే ఇంకా చాలామందిని భయపెడుతూ.. బెదిరిస్తూ.. లైంగికంగా వేధిస్తూ 'శారీరకంగా' వాడుకుంటున్నారని కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినట్టు బాధితురాలు 'నేటి సాక్షి'కి చెప్పింది.! దానికి ఆయన 'లైట్'గా స్పందించి.. 'ఇప్పుడే'గా చెప్పింది? చూద్దాం.. నేను పిలిపించి మాట్లాడుతాంటూ 'అసలు విషయం' దాటవేశాడే గానీ..'కారకులను' పిలిపించలే..మందలించలేదంటూ సదరు బాధితురాలు 'నేటి సాక్షి' ముందు ఆవేదన వెలిబుచ్చారు.!

### గతంలో 'శానిటరీ' అధికారి చర్యలు భేష్!

ఇదివరకు ఇదే మున్సిపాలిటీలో పనిచేసి బదిలీపై వెళ్లిపోయిన 'శానిటరీ' ఇన్స్పెక్టర్ గజానంద్ కు..ఇదే తరహాలో ఇలాంటి 'మన్మథుడు' జవాన్ విధులు నిర్వహిస్తూ ఓ మహిళా కార్మికురాలు 'లైంగికంగా వేధిస్తున్నారంటూ ఫిర్యాదు చేసింది. దీంతో ఆయన 'ప్లాన్' ప్రకారం సదరు 'మన్మథ జవాన్‌ను రెడ్ హ్యాండెడ్'గా పట్టుకుని ఉన్నపళంగా ఊడగొట్టేశాడు. దీంతో దిమ్మతిరిగిన సదరు 'పెత్త'మనిషి.. ఆ అధికారి కాళ్లావేళ్లాపడితే.. 'జవాన్ నుంచి ఓన్లీ 'లేబర్'గా (ట్రాక్టర్ డ్రైవర్) పని చేసుకు బతుకుపోమని విడిచిపెట్టాడు. ఇప్పుడు గజానంద్ స్థానంలో వచ్చిన 'సార్లు' కూడా 'ఈ-పెత్తనం' చెలాయించే వారు వేసే 'స్కిన్-బిస్కెట్'లు తింటూ కిమ్మనకుండా ఉండిపోయారని 'బాధిత మహిళలు' ఆరోపిస్తున్నారు. వీరి అండ చూసుకునే వారు అంతలా 'పేట్రేగి'పోతున్నారని కంటతడి పెట్టుకుంటున్నారు.

### 'పచ్చి బూతులతో'.. రిజిస్టర్‌లో హాజరా?

ప్రతీరోజూ క్లినింగ్ డ్యూటీలు వేసేటప్పుడు 'ఈ పెత్తనం' చెలాయించే సిబ్బంది.. 'హా రాంఢ్రే..! 'హాజరు' ఇవ్వండే.. 'ముండల్లారా'.? 'రండల్లారా'.? 'లం...ల్లారా'..? అంటూ పచ్చి బూతులతో పిలుస్తూ హాజరు తీసుకుంటారని బాధితులు కన్నీటి మధ్య విలపిస్తూ చెప్పారు. ఇలా ఎందుకు పిలుస్తారు? మీకు తల్లీ.. భార్యా పిల్లలు లేరా? ఇదేనా ఆడవారికి మీరిచ్చే గౌరవం? వారిని మా లాగా ఇదే పనికి కుదిర్చి.. ఇలాగే వేధించండి.. ఇలానే పచ్చి బూతులతో తిట్టండని 'ఆ లైంగిక బాధితురాలు' నిలదీసినా 'శానిటరీ' అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది.!

### వెలుగు చూడని 'ఆకృత్యాలు-లైంగిక వేధింపులు

గతంలో.. ఇప్పుడు 'పెత్తనం' చెలాయించే ఒకతని బంధువు ఇలాగే 'లైంగిక వేధింపుల'కు పాల్పడితే కోరుట్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా దాఖలైనట్టు సమాచారం. నిత్యం 90 శాతం సిబ్బంది తాగే ఉంటారని.. తెల్లవారుజామున 4 గంటల సమయంలో.. చీకటి ప్రాంతాల్లో తమకు 'డ్యూటీలు' వేయడం కరెక్ట్ కాదని 'బాధిత మహిళలు' వాపోతున్నారు.మా 200 మంది మహిళా పారిశుద్య కార్మికురాళ్లలో 100 మంది వరకు చిన్న వయసున్న వారే ఉన్నారని ఆమె పేర్కొంది.వారినెందుకు ఆటో ఎక్కమంటారు.? ఇదివరకు ఓసారి..ఇదే విధంగా తెల్లవారుజామున ఆటోలో వెళితే.. ఆ ఆటో డ్రైవర్ అదే ఆటోలో బెదిరించి 'లైంగిక చర్యలకు' పాల్పడ్డ విషయం ఎంత గొడవకు దారి తీసిందో మరిచిపోయారా? అంటూ 'బాధిత మహిళలు' ప్రశ్నిస్తున్నారు. మాకు బదులు 'లేబర్'లను పంపించండని వేడుకున్నా ఫలితం లేదంటున్నారు.



## ఇదిగో ఇదండీ.!

ఈ కోరుట్ల 'మురికి'పాలిటీ 'చెత్త' సిబ్బంది నిర్వాకం! లోకల్ వాళ్లకు 'పెత్తనం' చెలాయించే 'బాధ్యతలు' అప్పగించడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని బాధితులు పేర్కొంటున్నారు.అదే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన 'సార్లు' అయితే సమస్య చాలావరకు తగ్గుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.మరి ! వీరి ఆగడాలను ప్రోత్సహిస్తున్నవారెవరు.? ఇంత జరుగుతున్నా అండగా నిలుస్తున్నదెవరు.? వీరి సమస్యలను పట్టించుకునే 'ప్రజాప్రతిధులేరి'? ఆ నాయకులకు తమ ఇళ్లలో 'ఫంక్షన్లైతే' వీరొచ్చి 'క్లినింగ్' చేయాలె..వారు చెప్పిన పని చేయాలె.! కానీ.. వారికి ఇలాంటి 'ఎవరికి చెప్పుకోరాని ఆపద వస్తే' ఎవరూ పట్టించుకోరాయె.! ఇప్పుడైతే 'పాలక పక్షమే' లేకపాయె.! ఏం జరిగినా 'అధికారులే' చూడాలాయెల.! అందుకే వీరి ఆగడాలకు అంతే లేకుండా పోతుంది.! గడిచిన 6 నెలల్లో నలుగురు 'మున్సిపల్ కమీషనర్‌లు' మారారు. దీంతో అడిగే వాడు లేక.. అధికారుల పనితీరు ఇష్టారాజ్యంగా మారింది! ఇప్పుడు కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ చాలా తెలివైన వారని.. డ్యూటీలో 'నీతీ-నిజాయితీ-నిక్కచ్చి'గా వ్యవహరిస్తారని పేరుంది.! మరి ఈయనైనా.. 'కోరుట్లలో కంపు కామనే'.! అని ముక్కు మూసుకుంటరా? లేక నిజానిజాలు తెలుసుకుని 'లైంగిక వేధింపుల బాధితుల'పై చర్యలు తీసుకుంటారన్నది వేచిచూడాల్సిందే.!

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# వీపీవో వ్యవస్థ కలిగి ఉండాలి

**సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి. గితే**

**నేటి సాక్షి, సిరిసిల్ల :** పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విలేజ్‌పోలీస్‌ఆఫీసర్(వీపీవో) వ్యవస్థ కలిగి ఉండాలని సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి. గితే పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్ల సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడారు. నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని, ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పీడీఎస్‌రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. వీపీవోలు ప్రతి గ్రామని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పిచాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐలు మొగిలి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంద్‌కు ఉద్యోగుల జేఏసీ మద్దతు



**నేటి సాక్షి, ఖైరతాబాద్:** నేటి(శనివారం) బంద్‌కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మద్దతు తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ సంఘాలు పిలుపునిచ్చిన శనివారం రాష్ట్ర బంద్‌కు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శుక్రవారం వివిధ విభాగాల బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి. లచ్చిరెడ్డిని, ఇతర జేఏసీ నాయకులను కలిసి బంద్‌కు మద్దతు కోరారు. దీనికి జేఏసీ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బంద్ విజయవంతం కావాలని పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ, బీసీలకు న్యాయమైన రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు బీసీల సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. లచ్చిరెడ్డిని కలిసిన వారిలో స్టేట్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు వర్మ, మెడికల్ అండ్ హెల్త్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వారాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అక్షరాస్యతపై మహిళలకు అవగాహన కల్పించాలి: కలెక్టర్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్)పై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ, మెప్మా శాఖ అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు ఫౌండేషనల్ లిటరసీ, బేసిక్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై అవగాహన అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. వయోజనుల కోసం అక్షర వికాసం, వాలంటీర్ల కోసం మార్గదర్శిని పుస్తకాలు ప్రభుత్వం జిల్లాకు పంపిణీ చేసిందని తెలిపారు. అక్షర వికాసం పుస్తకాలు 21,894 రాగా, మార్గ దర్శిని 2,190 పుస్తకాలు వచ్చాయని వెల్లడించారు. ఈ సంవత్సరం జిల్లాలో 23, 387 మంది వయోజనులను గుర్తించామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలు చేసేందుకు నిర్ధిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డిఆర్ డి ఓ శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, వయోజన విద్య శాఖ అధికారి ఆంజనేయులు, అన్ని మండలాల ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు, ఎల్లుండి శృంగేరి శారదా పీఠాధిపతి పర్యటన

- ఆయన పర్యటనను విజయవంతం చేయండి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి, వేములవాడ :** ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, అందరి భాగస్వామ్యంతోనే అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈనెల 19, 20వ తేదీలలో జగద్గురు శృంగేరి శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారి వేములవాడ పర్యటన నేపథ్యంలో శుక్రవారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్ లో పట్టణ ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, సామాజికవేత్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి శృంగేరి పీఠాధిపతి పర్యటన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదల దేవుడిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయానికి శృంగేరి పీఠాధిపతులు రావడం చారిత్రాత్మక అంశమని, వారి రాక సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, నా బూతో నా భవిష్యత్తు అన్న రీతిలో స్వాగతం పలకాలని కోరారు. 19, 20వ తేదీలలో స్వామివారు వేములవాడలోనే ఉండి ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారని తదనంతరం హైదరాబాద్ వెళతారని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగద్గురు రాక సందర్భంగా అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, దేశమంతటి చూపు వేములవాడ వైపు చూసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రభుత్వంతోపాటు పట్టణ ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులు ఎవరికి నచ్చిన రీతిలో వారు స్వాగత ఏర్పాట్లు చేసుకోవచ్చని సూచించారు. స్వాగతం పలికేందుకు వచ్చే వారు 19వ తేదీ సాయంత్రం 6గంటల వరకు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్దకు చేరుకొని స్వామివారికి ఘన స్వాగతం పలికి పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడెలు

**కోడెలను పక్కదారి పట్టించే వారిపై చర్యలు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**నేటి సాక్షి, వేములవాడ:** భక్తుల విశ్వాసానికి ప్రతీక రాజన్న కోడె మొక్కు చెల్లింపు అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు ఉచిత కోడెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విప్ హాజరై రైతులకు కోడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా రాజన్న ఆలయంలో స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఉందని పునరుద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నేరుగా కోడెలను పంపిణీ చేయడం వలన వాటిని వ్యవసాయనికి ఉపయోగిస్తున్నారనీ, రైతులు కోడెలను చక్కగా చూసుకుంటూ సంరక్షించే బాధ్యత తీసుకోవాలనీ సూచించారు. రైతులకు పంపిణీ చేసిన కోడెలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, కోడెలను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణం చేయడం జరుగుతుందనీ, ఇప్పటికే అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే భక్తులు పాలు మరిచిన తర్వాత జీవాలను అందజేయాలని విప్ కోరారు. కలెక్టర్ ఎం హరిత మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు వాటిని వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి,మొత్తం 102 జతల కోడెలను పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ శాఖ అధికారులు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**




**నేటి సాక్షి, సిరిసిల్ల:** తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణపై ఐకేపీ సెంటర్ల బాధ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ ఎం. హరిత మహిళా సంఘాల బాధ్యులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో కేటాయించారని తెలిపారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం, నాణ్యత ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. సరైన తేమ శాతం వచ్చిన రైతుల ధాన్యం సేకరించి, కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని ఆదేశించారు. గ్రేడ్ - ఏ రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ. 500 ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ అందుతుందని పేర్కొన్నారు. ప్రతి కేంద్రం లో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, రైతులకు షామియానా, నీటి సదు- పాయం కల్పించాలని సూచించారు. తేమ శాతం, తాలు, తప్ప తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళా సంఘాల బాధ్యులు ధాన్యం పక్కగా కొనుగోలు చేసి, ఆర్థికంగా బలపడాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ పూర్తి అయిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయాలని, అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయ, విద్యా, ఉద్యోగపరంగా ఇవ్వా లని ఇచ్చిన బంద్ పిలుపునకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతును తెలుపుతున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రాజన్న సిరి సిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ 42శాతం రాజకీయ, విద్యా, ఉద్యోగా ల్లో బీసీలకు అవకాశాలు కల్పిస్తామని చెప్పామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి బీసీ బిడ్డ కానప్పటికీ అసెంబ్లీలో 42 శాతానికి సంబంధించిన రిజర్వేషన్‌పై బిల్లులను ప్రవేశపెట్టడం ఆ బిల్లులను బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు వచ్చిందన్నారు. రెండు బిల్లులు కూడా గవర్నర్, రాష్ట్రపతి వద్దకు వెళ్లి ఆగిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కృత నిశ్చయంతో ముందుకు పోవడం కోసం చేస్తున్న ప్రయత్నంలో హైకోర్టులో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిన తర్వాత స్టే వచ్చిందని అన్నారు. సుప్రీం కోర్టులో 50శాతం క్యాప్ మించి ఇవ్వవచ్చు అనే వాదన చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీకి సంబంధించిన ప్రజా సంఘాల ప్రజలను మేల్కొల్పే విధంగా 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలని కోరుకుంటూ ఇచ్చిన బంద్ పిలుపునకు మద్దతు ఇస్తున్నామని అన్నారు. అన్నివర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు. బీజేపీ బీసీల పక్షాన నిలబడాలని కోరారు. శాసనసభలో 8 మంది ఎమ్మెల్యేలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇస్తున్నారని కేంద్ర ప్రభుత్వం వద్ద 8 మంది ఎంపీలు ఎందుకు వద్దంటున్నారో బీసీ సమాజానికి సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ అపాయింట్మెంట్ కూడా దొరకని సందర్భాలను గుర్తు చేశారు. జీవో 9 తీసుకొస్తే బీజేపీ చీఫ్ రామచంద్రరావు స్వాగతిస్తున్నారని, నరేంద్ర మోదీ వద్ద మాత్రం నోరు విప్పడం లేదన్నారు బీసీ బిడ్డల నోటి కాడికి వచ్చిన ముద్దను లాక్కోవద్దని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలో 50 శాతం క్యాప్ ఎక్కడ లేదని, కోర్టులో జీవో 9పై సవాల్ చేశారుకానీ చట్టంపై కాదన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాండ్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ చేనేత సెల్ అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు దేవయ్య. ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శనివారం 18 అక్టోబర్ 2025 | కరీంనగర్



# కోహ్లీ చరిత్ర సృష్టిస్తారా?



భారతదేశ దిగ్గజ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్ళలో ఒకరు. విరాట్ దాదాపు 7 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. కోహ్లీ అక్టోబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. విరాట్ టెస్ట్, టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడతారు. కోహ్లీని మళ్లీ ఇండియన్ జెర్సీలో చూడటానికి అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. అదే సమయంలో, ఆస్ట్రేలియాలో విరాట్ 4 పెద్ద రికార్డులు ఎదురు చూస్తున్నాయి. వాటిని అతను తన పేరు మీద రాసుకోనున్నారు. కుమార్ సంగాకర (14,234)ని వన్డేల్లో పరుగుల పరంగా అధిగమించి, విరాట్ కోహ్లీ వన్డే చరిత్రలో రెండో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్ కావచ్చు. సంగాకర వన్డేల్లో 14,234 పరుగులు చేశాడు. అదే సమయంలో, విరాట్ ఇప్పటివరకు 14,181 పరుగులు చేశాడు. కోహ్లీ, సంగాకర కంటే కేవలం 54 పరుగులు దూరంలో ఉన్నాడు, ఇది విరాట్ ఒక పెద్ద ఇన్నింగ్స్‌లో సాధించగలిగే ఒక మైలురాయి.విరాట్ కోహ్లీ వన్డే మ్యాచ్‌లలో 1,484 ఫోర్లు కొట్టాడు. 1,500 ఫోర్లు పూర్తి చేయడానికి కేవలం 16 ఫోర్లు మాత్రమే అవసరం. ఆస్ట్రేలియాలో విరాట్ 16 ఫోర్లు కొట్టడం ద్వారా ఒక ప్రత్యేకమైన విజయాన్ని తన పేరు మీద చేసుకోవచ్చు, ఇది అతని అద్భుతమైన వన్డే కెరీర్‌ను చూపుతుంది.విరాట్ కోహ్లీ ప్రస్తుతం సచిన్ టెండూల్కర్ సరసన ఉన్నాడు, ఎందుకంటే ఇద్దరు దిగ్గజ బ్యాట్స్‌మెన్‌లు ఒక్కో ఫార్మాట్‌లో 51 సెంచరీలు సాధించారు. టెండూల్కర్ టెస్ట్ క్రికెట్‌లో 51 సెంచరీలు సాధించగా, కోహ్లీ వన్డేల్లో ఈ ఘనత సాధించాడు. మరో సెంచరీ సాధించడంతో, విరాట్ కోహ్లీ ఒక ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డును బద్దలు కొట్టి సచిన్ టెండూల్కర్‌ను అధిగమిస్తాడు. విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు చేసిన మొదటి బ్యాట్స్‌మన్ కావచ్చు. విరాట్ ఆస్ట్రేలియాలో ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో అతను 47.17 అద్భుతమైన సగటుతో 802 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు పూర్తి చేయడానికి విరాట్‌కు 198 పరుగులు అవసరం. విరాట్ ఈ 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పరుగులు పూర్తి చేస్తారని అందరూ ఆశిస్తున్నారు.

## బుమ్రా లేకుండా బరిలోకి టీమ్ ఇండియా




భారత్ -ఆస్ట్రేలియా మధ్య మొదటి వన్డే మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్‌లో జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా నిలిచిన తర్వాత టీమ్ ఇండియా తన మొదటి వన్డే సిరీస్ ఆడనుంది. ఇది శుభమన్ గిల్ కెప్టెన్గా మొదటి వన్డే సిరీస్ కూడా కానుంది, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ కూడా చర్చనీయాంశంగా మారనున్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమ్ ఇండియాలో యువత మరియు అనుభవం అద్భుతమైన కలయిక ఉంది. చాలా కాలంగా రోహిత్ శర్మ మరియు శుభ్‌మన్ గిల్ జోడీ వన్డేలలో ఓపెనింగ్ చేస్తూ వస్తున్నారు. గిల్ ప్రస్తుతం కెప్టెన్గా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్లో అద్భుత ప్రదర్శన చేశాడు, అక్కడ అతను 754 పరుగులు చేశాడు. ఇప్పుడు కెప్టెన్గా తన మొదటి వన్డే సిరీస్లో కూడా అలాంటి ప్రదర్శననే ఆశిస్తున్నారు. రోహిత్ శర్మ గత కొంతకాలంగా విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరోసారి నంబర్-3 స్థానంలో ఆడనున్నాడు. అతను ఛాంపియన్స్ ట్రోఫీలో 54 కంటే ఎక్కువ సగటుతో 218 పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా టాప్ స్కోరర్ (243 పరుగులు) అయిన శ్రేయాస్ అయ్యర్ నంబర్-4 స్థానంలో బాధ్యతలను నిర్వర్తించవచ్చు, అతను వన్డే జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. ఐదవ స్థానంలో 56.48 సగటుతో ఉన్న కెఎల్ రాహుల్ ఈసారి కూడా నంబర్-5 బాధ్యతను స్వీకరించవచ్చు మరియు వికెట్ కీపర్ పాత్రను కూడా పోషిస్తాడు. అక్షర్ పటేల్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్తో పాటు వైట్ బాల్ మ్యాచ్లలో మంచి బ్యాటింగ్ కూడా చేశాడు. ఈ సంవత్సరం అతను ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్లో 53 సగటుతో పరుగులు చేశాడు. అదే సమయంలో, నితీష్ కుమార్ రెడ్డికి ఫాస్ట్ బౌలింగ్ ఎంపికగా %బాణ×% అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. అతను జట్టులో నాల్గవ ఫాస్ట్ బౌలర్ పాత్రను పోషిస్తాడు.బౌలింగ్ దాడికి మహ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తాడు. రెండో ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ కావచ్చు, అతని లెఫ్ట్-ఆర్మ్ యాంగిల్ ఆస్ట్రేలియా పిచ్లపై ప్రభావవంతంగా ఉండవచ్చు, అలాగే అతని వద్ద స్వింగ్ కూడా ఉంది. మూడవ ఫాస్ట్ బౌలింగ్ స్లాట్ కోసం ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రానా మధ్య పోటీ ఉంటుంది. జట్టు ప్రధాన స్పిన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ కావచ్చు. ఈ సిరీస్లో బుమ్రా ఆడటం లేదని, ఎందుకంటే అతనికి విశ్రాంతినిచ్చారు.

## రిటైర్మెంట్ వారి వ్యక్తిగత నిర్ణయం..

### టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్

టీమిండియా స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆకస్మికంగా టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడం అప్పట్లో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇంగ్లండ్ పర్యటనకు ముందే ఈ ఇద్దరూ వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం అనేక సందేహాలకు దారి తీసింది. ముఖ్యంగా ఇంగ్లండ్ పర్యటనకు సిద్దంగా ఉన్నానని రోహిత్ చెప్పిన కొద్ది రోజులకే అతను ఆటకు టాటా చెప్పడం మరిన్ని అనుమానాలను రేకెత్తించింది. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచనలతోనే ఈ ఇద్దరూ ఆట నుంచి తప్పుకున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్‌పై ఎవరూ క్లారిటీ ఇవ్వలేదు.తాజాగా టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రశ్నించగా ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. కోహ్లీ, రోహిత్‌లను తాము ఇంగ్లండ్ పర్యటనలో ఆడించాలనుకున్నామని, కానీ వారే ఆటకు వీడ్కోలు పలికారని చెప్పాడు. రిటైర్మెంట్ వారి వ్యక్తిగత నిర్ణయమని, ఎవరి ఒత్తిడి లేదని స్పష్టం చేశాడు.కోహ్లీ, రోహిత్ టీమిండియాకు రెండు పిల్లర్స్. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 27 కొత్త ఎడిషన్ ప్రారంభమవుతుండటంతో యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఈ ఇద్దరూ భావించారు. రిటైర్మెంట్ వారి వ్యక్తిగత నిర్ణయం. నిజం చెప్పాలంటే ఇంగ్లండ్ పర్యటనలో అనుభవం కలిగిన కోహ్లీ, రోహిత్ ఉండాలనుకున్నాం. ఈ సిరీస్ గెలవకపోయినా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు.అయితే రిటైర్మెంట్ ప్రకటించకుండా కోహ్లీ, రోహిత్‌లను కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారా? అంటే సమాధానం చెప్పేందుకు గవాస్కర్ నిరాకరించాడు. అది సీక్రెట్ అని, చెప్పనని తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటనకు 15 రోజుల ముందు ఈ సిరీస్ గురించి రోహిత్ శర్మ చేసిన పోస్ట్ గురించి ప్రస్తావించగా.. తనకు తెలియదని అగార్కర్ బదులిచ్చాడు. తాను ఆటగాళ్లతోనే మాట్లాడుతానని, సోషల్ మీడియా పోస్ట్‌ల గురించి తనకు తెలియదన్నాడు. రిటైర్ అయిన ఆటగాళ్ల గురించి మాట్లాడే బదులు..



ఇంగ్లండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన కనబర్చిన జట్టు గురించి మాట్లాడుదామని హితవు పలికాడు. జట్టులో పాత ఆటగాళ్లు పోయి కొత్త ప్లేయర్లు రావడం సహజమని అగార్కర్ అభిప్రాయపడ్డాడు.'సీనియర్ ఆటగాళ్లు రిటైర్ కావడం.. యువ ఆటగాళ్లు జట్టులోకి రావడం సహజం. ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు. 200 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సచిన్ కూడా ఆట నుంచి తప్పుకున్నాడు. అది ఆట స్వభావం. జట్టు ప్రయోజనాలకు అనుగుణంగా మార్పు ఉండాలి. అలా చేయడమే సెలెక్టర్లుగా మా పని.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు.వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి ఇంకా చాలా సమయం ఉందని, ఇప్పుడే ఆ టోర్నీ గురించి మాట్లాడటం సరికాదన్నాడు. కోహ్లీ, రోహిత్‌లు భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించారని, ట్రోఫీలు గెలిచారని గుర్తు చేశాడు. ఆస్ట్రేలియాతో ఒక్క సిరీస్‌లో విఫలమైనంత మాత్రాన వారిని పక్కనపెట్టలేమని, భారీ పరుగులు చేసినా ప్రపంచకప్ గురించి ఆలోచించేది లేదని అగార్కర్ స్పష్టం చేశాడు. మహమ్మద్ షమీకి ఏదైనా సమస్య ఉంటే తనతో నేరుగా మాట్లాడవచ్చని, జట్టు ఎంపికపై అతను చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పాడు. షమీ ఫిట్‌గా లేకపోవడంతోనే ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేయలేదని స్పష్టం చేశాడు. రంజీ క్రికెట్‌లో ఫిట్‌నెస్ నిరూపించుకుంటే జాతీయ జట్టులోకి తీసుకుంటామని తెలిపాడు.

## వన్డే సిరీస్ నుంచి కామెరాన్ గ్రీన్ ఔట్



భారత్ తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. భారత్‌తో వన్డే సిరీస్ ప్రారంభానికి 2 రోజుల ముందు ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా సిరీస్ నుండి వైదొలిగాడు. అతడి స్థానంలో వన్డే సిరీస్ కోసం మార్నస్ లాబుషేన్‌ను ఆస్ట్రేలియా జట్టులోకి తీసుకున్నారు.కండరాల గాయం వల్ల కామెరూన్ గ్రీన్ భారత్‌తో జరిగే వన్డే సిరీస్ నుంచి వైదొలిగాడు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మకమైన యాషెస్ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా సెలెక్టర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకూడదు అనుకుంటున్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో "కామెరాన్ గ్రీన్ కొంతకాలం పాటు రెస్ట్ తీసుకుంటాడు. ఆ తర్వాత యాషెస్ సిరీస్‌కు సిద్ధం కావడానికి షెఫీల్డ్ షీల్డ్ మూడో రౌండ్‌లో ఆడటానికి అవకాశం ఉంటుందని" ఆసీస్ మేనేజ్‌మెంట్ ఓ ప్రకటనలో పేర్కొంది.కామెరూన్ గ్రీన్ స్థానంలో మార్నస్ లాబుషేన్‌ను ఆస్ట్రేలియా వన్డే జట్టులోకి తీసుకున్నారు. గురువారం క్వీన్స్‌లాండ్ తరపున షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో 159 పరుగులు చేశాడు. దేశవాళీ సీజన్‌లో లాబుషేన్ కు ఇది నాల్గవ సెంచరీ. 31 ఏళ్ల లాబుషేన్ 66 అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌లలో ఆసీస్‌కు ఆడాడు. ఇందులో 34.64 సగటుతో, 83.56 స్ట్రైక్ రేట్‌తో 1871 పరుగులు సాధించాడు. లబుషేన్ భారత్‌తో 15 వన్డే మ్యాచ్‌లు ఆడాడు, అందులో 13 ఇన్నింగ్స్‌లలో 474 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ శతకాలు ఉన్నాయి. లాబుషేన్ 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై 58 పరుగులు చేశాడు.

**భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ జట్టు**

భారత్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, యశస్వి జైస్వాల్.

ఆస్ట్రేలియా: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కోనోలీ, అలెక్స్ కేరీ, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, మార్నస్ లాబుషేన్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్‌షా, ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్. మాథ్యూ కునెమాన్, జోష్ ఫిలిప్.

భారత్ – ఆస్ట్రేలియా వన్డే సిరీస్ షెడ్యూల్

మొదటి వన్డే – అక్టోబర్ 19వ తేదీన (పెర్త్)

రెండవ వన్డే – అక్టోబర్ 23వ తేదీన (అడిలైడ్)

మూడవ వన్డే – అక్టోబర్ 25వ తేదీన (సిడ్నీ)

భారత్ – ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లోని 3 మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. ఉదయం 8:30 గంటలకు కెప్టెన్లు టాస్‌కు వస్తారు.

## కగిసో రబాడను విడుదల చేయనున్న గుజరాత్




గుజరాత్ టైటాన్స్ జట్టులో శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్, మహ్మద్ సిరాజ్, ప్రసిత్ కృష్ణ వంటి స్టార్ ఆటగాళ్లు ఉండగా, కొద్దిమంది ఆటగాళ్లను మాత్రమే మినీ వేలానికి విడుదల చేస్తారు. 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు పాయింట్ల పట్టికలో బెంగుళూర్, పంజాబ్, ముంబై తర్వాత నాల్గవ స్థానంలో నిలిచింది. ఆ జట్టు 2022లో ఛాంపియన్‌షిప్ గెలుచుకుని 2023లో ఫైనల్‌కు చేరుకుంది. ఈ రెండింటినీ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో గుజరాత్ ఆడింది. 2024లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. 2024లో గుజరాత్ ప్లేఆఫ్‌కు చేరుకోలేదు. 2025 సీజన్‌లో వారు ప్లేఆఫ్‌కు చేరుకున్నారు. అద్భుతమైన టాప్-ఆర్డర్, మిడిల్-ఆర్డర్ బ్యాటింగ్ ఉన్నప్పటికీ, వారు ఫాస్ట్ బౌలింగ్‌తో నిరాశ చెందారు. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ వంటి అద్భుతమైన భారతీయ ఫాస్ట్ బౌలర్లు ఉన్నప్పటికీ, విదేశీ బౌలర్ల అవసరం ఉంది. రబాడకు బ్యాకప్ ప్లేయర్ కూడా అవసరం. ఆ విషయంలో 2026 మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ ఈ 5 మంది ఆటగాళ్లను విడుదల చేయనుందని సమాచారం. ఆ 5 మంది ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది. కగిసో రబాడ గుజరాత్ టైటాన్స్ అతన్ని రూ. 9.25 కోట్లకు కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను కేవలం 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల దక్షిణాఫ్రికాకు తిరిగి వచ్చినప్పుడు అతను సంచలనం సృష్టించాడు. ఆ సమయంలో అతను డ్రగ్ కేసులో కూడా చిక్కుకున్నాడు. అతను మంచి బౌలర్ అయినప్పటికీ, అతను కాంబినేషన్‌లో లేడు. కాబట్టి గుజరాత్ అతన్ని విడుదల చేయవచ్చు. కరీం జనత్ గుజరాత్ అతన్ని రూ. 75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే, విదేశీ ఆటగాడి స్థానంలో అతను అవసరం లేనందున గుజరాత్ అతన్ని విడుదల చేయాలని కోరుకుంటుంది. అతని స్థానంలో విదేశీ ఆల్ రౌండర్‌ను కొనుగోలు చేయాలని వారు ప్లాన్ చేస్తారు. జెరాల్డ్ కోయెట్జీ గత సీజన్‌లో కూడా అతను పేలవమైన ప్రదర్శన కనబరిచాడు. 4 మ్యాచ్‌ల్లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అతను తరచుగా గాయపడుతుండటం వలన గుజరాత్ అతన్ని విడుదల చేయాలని యోచిస్తోంది. గుజరాత్ అతన్ని రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేయడం గమనార్హం. ఇషాంత్ శర్మ వయసు మీద పడుతుంది. కానీ అతను ఇంకా బాగా బౌలింగ్ చేస్తున్నాడు. మరోవైపు, అతని ఫిట్‌నెస్ పెద్ద సమస్య అవుతుంది. అతన్ని గుజరాత్ టైటాన్స్ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. గుజరాత్ జట్టులో ఫినిషర్లకు కొరత లేదు. అతను 5, 6 స్థానాల్లో కూడా వస్తాడు. గుజరాత్ అతన్ని రూ. 1.70 కోట్లకు కొనుగోలు చేసింది. అతన్ని జట్టులో ఉంచే బదులు, తక్కువ ధరకు బ్యాకప్ ఆటగాడిని కొనుగోలు చేయవచ్చు. గత సీజన్‌లో అతనికి అవకాశం రాలేదు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..










# ఆకట్టుకోలేక పోయిన తెలుసు కదా.. మూవీ

'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డను 'జాక్' సినిమా రిజల్ట్ నిరాశ పర్చింది. దాంతో కాస్తంత జాగ్రత్త పడుతూ 'తెలుసు కదా' మూవీని చేశాడు. నీరజ కోనను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, ఆయన కూతురు కృతి నిర్మించారు. వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) ఓ అనాథ. అతని స్నేహితుడు అభి (వైవా హర్ష). ఇద్దరూ చిన్నప్పటి నుంచి కలిసే పెరుగుతారు. మొదటి నుండి తనకంటూ ఓ సొంత కుటుంబం ఉండాలని కలలుకంటూ ఉంటాడు సిద్ధు. తన ప్రమేయం లేకుండానే జరిగిన ఓ బ్రేకప్ తర్వాత బుద్ధిగా అంజలి (రాశీఖన్నా)ని పెళ్లి చేసుకుంటాడు వరుణ్. పెళ్ళి అయిన కొన్ని నెలలకే అంజలికి పిల్లలు పుట్టరనే విషయం తెలుస్తుంది. దాంతో సరోగసీ ద్వారా పిల్లలను కనాలని అనుకుంటారు. అందుకోసం రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) అనే డాక్టర్ ముందు కొస్తుంది. వరుణ్, అంజలికి తాను సరోగసీ ద్వారా బిడ్డ కంటానని చెబుతుంది. అందుకు వరుణ్ అంగీకరించాడా? వరుణ్ కూ రాగాకు ముందే పరిచయం ఉందా? ఆ పరిచయాన్ని ఎందుకు వీళ్ళిద్దరూ అంజలి దగ్గర దాచి పెట్టారు? దాని పర్యవసానం ఏమిటీ? అనేది మిగతా కథ. ముక్కోణ ప్రేమకథా చిత్రాలకు కొదవలేదు. ప్రతి యేడాది ఎన్నో అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి. ఇది అదే తరహా రోమ్ కామ్ మూవీ అయినా... ఇందులో విషయం కాస్తంత భిన్నమైంది. ముక్కోణ ప్రేమకథ కంటే కూడా పెళ్ళైన తర్వాత ఓ యువకుడి జీవితంలో జరిగిన విచిత్రమైన సంఘటనలను బేస్ చేసుకుని సాగే కథ ఇది. కొత్తగా పెళ్ళైన ఓ జంట మధ్యలోకి సరోగసీ మదర్ గా ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ వస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే అంశంతో నీరజ కోన ఈ కథను రాసుకున్నారు. ఫస్ట్ హాఫ్ ఆసక్తికరంగా సాగినా... సెకండ్ హాఫ్ లో వరుణ్ నిజాన్ని బయటపెట్టిన తర్వాత మూవీ స్పీడ్ తగ్గిపోయింది. అక్కడ నుండి క్లయిమాక్స్ వరకూ లవ్ అండ్ హేట్ రిలేషన్ లోనే కథంతా సాగింది. ఈ మూడు పాత్రల్లో ఎవరికి వారు... తాము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అనే భావనలో ఉన్నా... థియేటర్లోని ప్రేక్షకుడు మాత్రం ఎవరి పక్షానా నిలబడే పరిస్థితి ఉండదు. నాలుగు పాత్రల చుట్టూనే సినిమా అంతా సాగడం బోర్ కొట్టిస్తుంది. ద్వితీయార్థంలో డ్రామాను పక్కన పెట్టేసి, డైలాగ్స్ మీద మూవీని నడిపే ప్రయత్నం చేసింది నీరజా కోన. తీవ్రమైన భావోద్వేగాలను పండించాల్సి చోట పై పై సన్నివేశాలతో సినిమా సాగిపోయింది. లైఫ్ లో చిల్ అవ్వాలనుకునే కేర్ ఫ్రీ గర్ల్ గా శ్రీనిధి శెట్టి బాగానే చేసింది. రాశీ ఖన్నా పాత్ర హుందాగానే సాగినా సెకండ్ హాఫ్ లోని ట్విస్ట్ అండ్ టర్న్ ను ఎక్స్ ప్రెస్ చేయడంలో లోటు కనిపించింది. హీరో స్నేహితుడిగా వైవా హర్ష బాగా చేశాడు. అతని పాత్రే సినిమాలో కొంత రిలీఫ్ ను ఇచ్చింది. మిగిలిన మూడు, నాలుగు పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయేవే... ఏ పాత్రకూ ప్రాధాన్యం లేదు.

# ఎల్లమ్మ సినిమా హీరోగా దేవిశ్రీప్రసాద్

### కోడై కూస్తున్న సోషల్ మీడియా





బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయుకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హాల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.



## 650 కోట్ల వసూళ్లను దాటేసిన కాంతారా

**కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇప్పటికే ఇప్పటికే రూ.650 కోట్లను అలవోకగా దాటి బాహుబలి ది బిగినింగ్ రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం తాజాగా గదర్ 2 రికార్డును అధిగమించింది. గదర్ 2 చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.700 కోట్ల వసూళ్లను సాధించగా.. ఈ రికార్డును చెరిపివేస్తూ.. కాంతార రూ.717 కోట్లతో దూసుకుపోతుంది. దీంతో దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-20 చిత్రాల్లో కాంతార 16వ స్థానానికి ఎగబాకింది. 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో రెండో ప్లేస్ దక్కించుకుంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా గుల్షన్ దేవయ్య, జయరాజ్ కీలక పాత్రల్లో నటించారు.**

# సుధీర్ బాబు 'జటాధర' ట్రైలర్.. ఇది ధన పిశాచి ఆట

టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఎప్పుడు విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటారన్న విషయం తెలిసిందే. ఇప్పుడు సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ జటాధరలో యాక్ట్ చేస్తున్నారు. థ్రిల్లర్ అంశాలతో.. డివోషనల్ టచ్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఎప్పుడు విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటారన్న విషయం తెలిసిందే. ఇప్పుడు సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ జటాధరలో యాక్ట్ చేస్తున్నారు. థ్రిల్లర్ అంశాలతో.. డివోషనల్ టచ్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. గూస్ బంప్స్ తెప్పించే సీన్స్ తో ట్రైలర్ స్టార్ట్ అవ్వగా.. బ్యాక్ గ్రౌండ్ లో ఆసక్తి రేపే డైలాగ్ వచ్చింది. పూర్వం ధనాన్ని భూమిలో దాచి పెట్టి మంత్రాలతో బంధనాలు వేసేవారు. వాటిలో భయంకరమైనది పిశాచి బంధనం అంటూ బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హాను చూపించారు మేకర్స్. ఈ సినిమాతో ఆమె టాలీవుడ్ లోకి వస్తోంది. ఆ తర్వాత సుధీర్ బాబు స్టైలిష్ లుక్ లో ఎంట్రీ ఇచ్చారు. పారానార్మల్ కార్యకలాపాలను నమ్మని పారానార్మల్ పరిశోధకుడిగా కనిపించారు. ధన పిశాచి మేల్కొన్నాడని తెలుసుకుని ఆమెను ఆపడానికి మార్గాలు కనుగొనడం ప్రారంభిస్తారు. దెయ్యాలను వేటాడే హీరో.. అతడి చుట్టూ జరిగే ధన పిశాచి ఆట.. ఇదే మూవీగా తెలుస్తోంది. అయితే సుధీర్ బాబు మరోసారి తన నటనతో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. శివుని త్రిశూలంతో నడిచేటప్పుడు భక్తుడిగా, ఆ తర్వాత స్టైలిష్ లుక్స్ తో ఆకట్టుకున్నారు. ట్రైలర్ చివరి సీన్ తో గూస్ బంప్స్ తెప్పించారు. సోనాక్షి సిన్హా.. జటాధర మూవీలో సరికొత్త పాత్రలో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. ట్రైలర్ లోని గ్రాఫిక్స్, విజువల్స్ సూపర్ గా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. సిల్వర్ స్క్రీన్ పై విజువల్ ఫీస్ట్ గా మూవీ ఉంటుందని అర్థమవుతోంది. రాజీవ్ రాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్లస్ పాయింట్ లా నిలిచేలా కనిపిస్తోంది. ప్రతి ఫ్రేమ్ కు కూడా ఆయన అందించిన నేపథ్య సంగీతం అదిరిపోయిందని చెప్పాలి.



# సరదాగా సాగే కథతో కె ర్యాంప్ : హీరో కిరణ్ అబ్బవరం




'ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడే దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఖచ్చితంగా కుటుంబ సభ్యులందరూ కలసి చూసే చిత్రం అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. నన్నూ, మా చిత్ర బృందాన్ని నమ్మండి. ఈ దీపావళి పండుగ 'కె.ర్యాంప్' తో మరింత సరదాగా ఉంటుంది. ఇకపై నా అభిమానులు గర్వపడేలా సినిమాలు చేస్తా' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. కిరణ్ హీరోగా జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రమిది. యుక్తి తరేజా కథానాయిక. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. ఈ నెల 18న విడుదలవుతోన్న సందర్భంగా గురువారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో రండి కడుపుబ్బా నవ్వించి తీరుతాం అని థియేటర్‌లో ఒక్కొక్కడికి బుర్రపాడు.. గుడ్డలు జారుడే అనేలా సినిమా ఉంటుందన్నారు. టికెట్ డబ్బులు వేస్ట్ అయ్యాయనే మాట రానివ్వమని అన్నారు. జైన్స్ నాని మాట్లాడుతూ 'సినిమా ÷-లకైమాక్స్‌లో ఒక చిన్న ట్విస్ట్ ఉంటుంది. మంచి సందేశం కూడా ఉంటుంది. అన్ని వాణిజ్య హంగులతో తెరకెక్కించాం. కిరణ్ అబ్బవరం పాత్రచిత్రణ సరికొత్తగా ఉంటుంది. ఇంతకు ముందెన్నడూ చేయని పాత్రను ఈ చిత్రంలో పోషించారు. ప్రచార చిత్రాలతోనే ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా కూడా అదే స్థాయిలో ఉంటుంది' అని చెప్పారు. రాజేశ్ దండా మాట్లాడుతూ 'ఈ సినిమాను 47 రోజుల్లో పూర్తి చేశాం. కేరళలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రీకరణ చేశాం. సెట్‌లో ప్రతి రోజూ నవ్వుకున్నాం. సెట్‌లో నవ్వించిన ఏ సినిమా కూడా సక్సెస్ విషయంలో గురి తప్పలేదు. 'కె- ర్యాంప్' కూడా మంచి విజయాన్ని అందుకుంటుంది' అని ఆకాంక్షించారు. సీనియర్ నటుడు వీకే నరేశ్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూసిన తర్వాత అందరూ మహేశ్ బాబు, అల్లు అర్జున్, నాని తర్వాత కిరణ్ పేరే చెబుతారు. చేతన్ భరద్వాజ్ మంచి సంగీతం అందించారు. భవిష్యత్తులో జైన్స్ నాని పెద్ద దర్శకుడు అవుతాడు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు విజయ్ కనకమేడల, వీఐ ఆనంద్, రామ్ అబ్బరాజు, సుబ్బు, నటుడు సాయికుమార్, హీరోయిన్లు విమలా రామన్, కామ్నా జెఠ్మలానీ, సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ పాల్గొన్నారు.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# ట్రామా అవగాహనతో ప్రాణాలను రక్షిద్దాం

- వరల్డ్ ట్రామా డేలో అపోలో వర్శిటీ వీసీ డా. హెచ్ వినోద్ భట్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 17:** అపోలో యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లోని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నాలజీ విభాగం శుక్రవారం వరల్డ్ ట్రామా డే ఘనంగా నిర్వహించింది. “ఎంపవర్, ఎడ్యుకేట్, ఎరాడికేట్ ట్రామా” అనే థీమ్‌లో, ట్రామా పరిస్థితుల్లో తక్షణ స్పందన, గాయాల నిర్వహణ, ప్రాణరక్షణ చర్యల ప్రాముఖ్యతపై విద్యార్థులు, నిపుణులు అవగాహన పెంపొందించారు. కార్యక్రమాన్ని వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ‘ట్రామా ప్రపంచవ్యాప్తంగా ప్రతి క్షణం ప్రాణాలకు ముప్పుగా ఉంది. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు దీనికి కారణం. భారతదేశం రోడ్డు ప్రమాదాల మరియు మరణాల సంఖ్యలో ప్రపంచంలో ముందు స్థానంలో ఉంది. గత పది సంవత్సరాలుగా ఈ స్థితి కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాల సమయంలో శిక్షణ పొందిన అత్యవసర వైద్య సాంకేతిక నిపుణులు సమయానికి స్పందించడం వలన అనేక ప్రాణాలు రక్షించబడుతున్నాయి. సమాజంలో ట్రామా అవగాహన పెంపొందించడం, యువతలో తక్షణ స్పందన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అత్యవసరం” అని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా చెన్నై అపోలో ఆసుపత్రుల అత్యవసర వైద్య నిపుణుడు డాక్టర్ గణేశ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రమాద సమయంలో తొలి స్పందన, గాయాల నిర్వహణ, ప్రాణరక్షణ చర్యల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫిల్మ్‌లో రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన, గాయాల నిర్వహణ, ప్రాణరక్షణ చర్యలు ఎలా అవసరమో వాస్తవ దృశ్యాలతో చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, డీన్‌లు ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, డాక్టర్ జగదీషన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య, విభాగాధిపతి డాక్టర్ సుచరితా పి, కో-ఆర్డినేటర్లు అన్వేషా పాల్, సుబశ్రీ కె, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి




- ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్
- వెదురు కుప్పం మండలం తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా శ్రేణుల ధర్నా

**నేటి సాక్షి తిరుపతి తిరుపతి చిత్తూరు అక్టోబర్ 17 :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) సూరపాకం యువరాజు మాదిగ ఎంఆర్పీఎస్ చిత్తూరు జిల్లా జనరల్ సెక్రెటరీ వెదురుకుప్ప మండల ఇన్చార్జ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వెదురుకుప్ప మండల తాసిల్దార్ ఆఫీస్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలువురు ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు, మాదిగలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యువరాజు ధర్మన్న , ప్రసాద్, ముని, మాట్లాడుతూ ఈనెల 7 వ తేదీన భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఓ కేసుకు సంబంధించి లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై తన షూ ను విసిరి దాడికి పాల్పడడం అనాగరికమైన చర్యగా అభివర్ణించారు. న్యాయమూర్తిపై దాడిని ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే పరిగణించాల్సి వస్తోందన్నారు. సంబంధిత దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ముఖ్యంగా దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమూర్తి గవాయ్ దళితుడు కావడాన్ని కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక పోవడంతోనే అహంపూరితంగా దాడికి తెగబడ్డాడని మండిపడ్డారు. దాడికి పాల్పడ్డ వ్యక్తితో పాటు, సంబంధిత వ్యక్తి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షపడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ న్యాయమూర్తులతో విచారణ చేయించాలని, అదే క్రమంలో ఇలాంటి సంఘటనలు మరో మారు పునరావృత్తం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు. అనంతరం వెదు-రుకుప్ప మండలం తాసిల్దారు గారు వినతిపత్రం సమర్పించారు. కాగా ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు ధర్మన్న గారు సీనియర్ నాయకులు మునిగారు సీరియస్ నాయకులు తీపినూరు వాసు గారు, లోకనాథం గారు సర్పంచ్ వెంకట ముని గారు, నూతన నాయకులు తిరుమలయ్య గారు సతీష్ గారు, హరి గారు, సురేష్ మాదిగ, రూపేష్ రూపేష్ మాదిగ, భాను మాదిగ, వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శి మంజునాథ్ గారు, వినాయక మాదిగ, చిరంజీవి మాదిగ,మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాసంలో జిల్లాస్థాయి గోవిజ్ఞాన పరీక్షలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** గోసంతతి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జగిత్యాల జిల్లా గో సేవా విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గో విజ్ఞాన పరీక్షలను గురువారం పట్టణంలోని వాల్మీకి ఆవాసంలో నిర్వహించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పాఠశాల స్థాయి పోటీల్లో గెలుపొందిన సుమారు 350 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గో సేవా ప్రముఖ బీరెల్లి సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి భారతీయ ఆర్థిక వ్యవస్థకు గోవు మూల కారణమన్నారు. గోవు ఒక జంతువు కాదని పురాతన కాలం నుండి గోమాతగా అభివర్ణిస్తూ పూజిస్తామన్నారు. గోవులోని విశిష్ట గుణాలను బాల్యం ఉండే విద్యార్థులకు స్థిరపడం కోసం పాఠశాల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో గో విజ్ఞాన పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

# బీసీ రాష్ట్ర బంద్ కు డిహెచ్పిఎస్ సంపూర్ణ మద్దతు




- డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్

**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధు పిలుపుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ తెలిపారు. పెగడపల్లి మండల కేంద్రంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రధాన కూడలిలో కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూమేశ్వర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42’/. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర బీజేపీ అధికార ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను నిరాశ పరిచిందని ఆవేదన వ్యక్త పరిచారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలయితే విద్యార్థులకు, రాజకీయ నిరుద్యోగులకు, నిరుద్యోగ యువతి యువకులకు పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. బీసీ బందుకు దళిత కుల పోరాట సమితి ప్రత్యక్షంగా పాల్గొంటుందని బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాచర్ల సురేష్, గర్వందుల రాజశేఖర్, జుట్టు శేఖర్, సిగిరి రాజకుమార్, సిపెల్లి బాబు, పాదం కొమురయ్య, బైర రాజయ్య,తోడేటి సంజీవ్, మహమ్మద్ నబి, బొమ్మన సతీష్, జూపాక అరవింద్, ఆవుల తిరుపతి. బొమ్మెన రవి, ఎండి మౌలానా. బొమ్మన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**నేటి సాక్షి జగిత్యాల టౌన్-(పూరెళ్ల బాపు) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో జగిత్యాల ఓల్డ్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న పి శివకుమార్ కబడ్డీలో 9వ తరగతి చదువుతున్న అక్షిత్ బాస్కెట్బాల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి ధరావత్ చంద్రకళ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు,ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ శ్రీనివాస్, సురేందర్, మల్లికార్జున్, పద్మ, విద్యాదేవి, సంజీవయ్య ,అరుణ, రజిని, రాజేశ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన మామిడి స్వామిరెడ్డి



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 17) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో నెరువట్ల పెద్ద లచ్చయ్య S/o బాలరాజు కొద్ది రోజుల క్రితం మృతిచెందగా, వారి కుటుంబానికి పంచాయతీరాజ్ రిటైర్డ్ ఈఈ మామిడి స్వామిరెడ్డి అండగా నిలిచారు. మృతుడు లచ్చయ్యది పూర్తిగా నిరుపేద కుటుంబం కావడంతో కొత్తూరు మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి లింగయ్య గౌడ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని మామిడి స్వామిరెడ్డిని కోరగా ఆయన వెంటనే స్పందించారు. లచ్చయ్య కుటుంబానికి స్వామిరెడ్డి తనవంతుగా 5,000 వేల రూపాయలు శుక్రవారం రోజున ఆర్థిక సాయాన్ని పంపించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య, సీనియర్ నాయకులు నెరువట్ల మల్లయ్య, కత్తర్ల సది, నెరువట్ల చంద్రయ్య, రాజయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ ను జయప్రదం చేయండి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 17:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ సూపర్ 18న జరిగే రాష్ట్ర బంద్కు సహకరించాలని నారాయణపేట బీసీ సంఘం కానుగంటి నారాయణ, వీర బసంత్ కుమార్ కోరారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో తిరుగుతూ దుకాణదారులకు బందుకు సహకరించాలంటూ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18న జరిగే బందుకు వ్యాపారస్తులు సహకరించాలన్నారు. అఖిలపక్ష నాయకులు బందుకు సహకరించాలన్నారు. బీసీ సంఘం నాయకులు లంబడి తిరుపతయ్య, మంగలి వేణుగోపాల్, రవికుమార్, గొల్ల రాజేష్, గోవర్ధన్, రమేష్, కురువ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## పాఠశాలను పరిశీలించిన గ్రామ విద్యా పరిరక్షణ కమిటీ బృందం



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 17 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని పాతపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను విద్యా పరిరక్షణ కమిటీ బృందం పరిశీలించడం జరిగింది పాఠశాలలో తాగునీరు మరియు మూత్రశాలలు మధ్యాహ్న భోజనం విద్యార్థుల విద్య సామర్థ్యాలు మరియు విద్యార్థుల సమస్యలను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది, కార్యక్రమంలో అధ్యక్షులు కుజురత్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని తమకు ఎన్ని ఇబ్బందులున్నా చదువును మధ్యలో అపవద్దు అని తమలక్ష్యం వైపు ప్రయాణించాలని విద్యార్థులందరూ క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యార్థులగా ఎదగాలని మాట్లాడారు, అనంతరం పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన శ్రీలత మేడం గారిని శాలువతో సత్కరించారు అలాగే విద్యార్థులకు పెన్నులు మరియు పెన్సిల్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి కుమారి, యండి ఫిరోజ్ గ్రామ విద్యా పరీక్ష కమిటీ కార్యదర్శి నవీన్ కుమార్ గౌడ్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ వెంకటేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మా తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరాధిలోని శివాజీ నగర్ కాలనీ నందు శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మా తల్లి ఆలయంలో నూతనంగా అమ్మవార్ల విగ్రహా ప్రతిష్ట మాహెూత్సవాల సందర్భంగా న్ ఎం సి మాజీ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్ మరియు ఆవుల పరశురామ్ యాదవ్ ఆహ్వాన మేరకు ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రోడ్ పనులను పరిశీలించిన బిజెపి నాయకుడు రావుల శేషగిరి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం పరిధిలో భవాని నగర్ లో నూతన రోడ్ పనులను పరిశీలిస్తు తగిన జాగర్తలు తెలుపుతున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈకార్యక్రమములో ప్రెసిడెంట్ గోపాలకృష్ణ , సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , మని కుమార్ , శ్రీనివాస్ రావు , వెంకటేష్, శివ నారాయణ రాజు, సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు

# మీడియా పాత్ర ఎంతో కీలకం-అభినందన సభలో ఎస్పీ ప్రశంసన

- ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా సీనియర్ జర్నలిస్టులకు సత్కారం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి ప్రెస్ క్లబ్, అక్టోబర్ 17 :** ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. సామాజిక మాధ్యమాలను కూడా మంచి పనుల కోసమే వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సుధీక్ష గ్రూప్ కంపెనీల అధినేత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ – డా. వి.వి గిరిల మనవడు డాక్టర్ గౌరవరం సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, విశ్రాంత లెక్చరర్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి. నారాయణస్వామి హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధి శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా సహకారం మరువలేనిదని ఎస్పీ అన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులు అందించే సహాయం ఎంతో విలువైనదని, ఎప్పటికీ గుర్తుండిపోయేదని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. మీడియా సహకారంతోనే ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. శాంతిభద్రతలు, జిల్లా అభివృద్ధి వంటి అంశాలలో అధికారులకు మీడియా తన వంతు సహకారం అందిస్తుందన్నారు. డాక్టర్ సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ, సామాజిక, రాజకీయ సంఘటనలను ప్రజల ముందుంచడంలో మీడియా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. జర్నలిస్టులకు సహకరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. తన సంస్థల ద్వారా ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించానని వివరించారు. ఈ సందర్భంగా జర్నలిజం ప్రాముఖ్యతను వివరించేలా అరవ జయపాల్ రాసిన చైతన్య గీతాన్ని కళాకారులు చలపతి, సుమతి, కృష్ణకుమారి బృందం ఎంతో చక్కగా ఆలపించారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు, ఉప సంపాదకులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వెటరన్ జర్నలిస్టులు, విశ్రాంత పాత్రికేయులు, కవులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న జరిగే బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు




**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 17 :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలంటూ శనివారం నాడు జరిగే రాష్ట్ర బందు పిలుపుమేరకు గ్రామీణ ప్రాంతాలు ఉండే బీసీ సంఘాల సైతం బందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన వివరించారు. గ్రామాల్లో ఉండే వ్యాపారస్తులు అఖిలపక్షం సంఘాల నాయకులు తదితరులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు బీసీలకు మోసగిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్న బిసి ఎమ్మెల్యేలు ఎంపీలు అధికారంలో ఉండి ఢిల్లీ సైతం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలన్నారు. ఈ బీసీ రిజర్వేషన్లు కేంద్ర మంత్రుల సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజా సంఘాల మద్దతు ముందుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగరాజు, బాల నరసింహ, గోపి కథలప్ప మల్లేష్ రాములు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల బంధుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 17):** బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన తలపెట్టిన తెలంగాణ బంధుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ తెలిపారు. రేపటి బంధు లో కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ నాయకులు బొల్లి స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగం లో వెనుక బడిన తరగతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలు అమలు చేయవచ్చని రాసారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ బద్ద ప్రక్రియలో బీసీ లకు చట్ట బద్దంగా 42% రిజర్వేషన్ల కోసం జీవో విడుదల చేసిందని, ఎస్సీ, ఎస్టీ లు అందరం దీని అమలు కొరకు మద్దతుగా ఉన్నామని తెలిపారు. మాజీ మార్కెట్ చైర్మన్ కొత్త నర్సింహులు మాట్లాడుతూ సమాఖ్య వ్యవస్థలో ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం రాజ్యాంగ బద్దంగా చేసిన ప్రక్రియను గవర్నర్, రాష్ట్రపతి ల వద్ద బిల్లులను పెండింగ్ పెట్టుకుని కేంద్రం




అడ్డుకోవడం సరి కాదన్నారు. బీసీ లందరు పార్టీలకతీతంగా రేపటి బంధును విజయవంతం చేసి కేంద్రానికి మన బలం తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, నాయకులు పాలకుర్తి రాజేశం గౌడ్, సాగంటి కొండయ్య, వేల్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యం



- నిజమైన సంస్కృతీ, సంప్రదాయాల పునరుజ్జీవన యాత్ర "ధర్మ విజయ యాత్ర" : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి దివ్యాశీస్సులను అందుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులు.

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 :** సనాతన ధర్మ పరిరక్షణ, ప్రచారం, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా శృంగేరీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన "ధర్మ విజయ యాత్ర" ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కొంపల్లి ఎన్సీఎల్ కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత సేవలో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుటుంబసమేతంగా హాజరై శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ఘనస్వాగతం పలికి జగద్గురుల అనుగ్రహభాషణంలో పాల్గొనగా శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులకు వారి దివ్యాశీస్సులను అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... వేద, శాస్త్ర, ఉపనిషత్తులపై విశాలమైన పరిజ్ఞానం కలిగిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు మా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యానికి చేపట్టిన ఈ యాత్ర ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ, మనలోని సద్గుణాలు, సత్సంకల్పాలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాచర్ల హైందవి – రవిచంద్ర శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మా రెడ్డి, కె.వెంకట్ రాంరెడ్డి, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శిరీష ప్రవీణ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ పై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

- మిర్యాలగూడలో జర్నలిస్ట్ సంఘాల డిమాండ్
- సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులను నిరసిస్తూ, శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ జర్నలిస్ట్ లు నినాదాలు చేశారు.అనంతరం పలువురు జర్నలిస్ట్ లు మాట్లాడుతూ, రాజ్యాంగంలో నాలుగో స్తంభం గా పేర్కొంటూనే ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తుందని, సాక్షి కార్యాలయనికి పోలీసులు నోటీసుల పేరిట ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం తక్షణమే ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, పత్రిక స్వేచ్ఛను కాపాడాలి డిమాండ్ చేశారు. అదే విధంగా ఎపిలో సాక్షి టివి ప్రసరాలను కూడా అడ్డుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు వాడపల్లి రమేష్, ఎండి అస్లాం, అయ్యుబ్. రంగా శ్రీనివాస్, ఖాజా నాజీమ-ుద్దీన్, నామిరెడ్డి నరేందర్ రెడ్డి సునీల్, జంగా లక్ష్మణ్, కాతోజు నాగాచారి, రాచకొండ రమేష్, బాలాజీ రావు, కరుణాకర్, అశోక్, వేణుగోపాల్ రెడ్డి, వెంకన్న రామకృష్ణ, పుప్పాల యాదగిరి, శేఖర్, వెంకటేశ్వర్లు, మంద.లక్ష్మణ్, హరీష్, తోఫిక్, రఫీ, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై నిరసన చేస్తే...అరెస్ట్ చేస్తారా...?



సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపాయింట్మెంట్ కోరినప్పటికీ, అపాయింట్మెంట్ ఇచ్చి, చివరి నిమిషంలో రద్దు చేసుకోగా దానిని నిరసిస్తూ, శుక్రవారం రాజభవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ, పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రిజర్వేషన్ విషయంపై గవర్నకు మెమోరండం ఇచ్చేందుకు అపాయింట్మెంట్ కోరగా, ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. శాంతి యుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించా లన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు అరుణ, ఊర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయి దిష్టి బొమ్మ దగ్ధం



భగ్గు మన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రము లో మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ దిష్టి బొమ్మను మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనా రాయణ గ పై మరియు ఆయన కుటుంబ సభ్యులపై మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అభ్యంతర కరమైన, దురుసుగా మాట్లాడిన తీరును సభ్య సమాజం ఖండిస్తుందని. ఇలాంటి మాటలు ఇంకోసారి గనుక మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ కు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ చింతల శ్రీధర్ రెడ్డి,కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి, మాతంగి అనిల్,బూర వెంకటేశ్వర్లు బద్దం సంపత్ రెడ్డి బుర్ర తిరుపతి గౌడ్, ముస్కు కర్ణాకర్ రెడ్డి పాకాల పరశురాం, రాపోలు అనిల్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఊర్లో గు(బ)డి ఆవశ్యం - ఆధ్యాత్మిక చింతన పెంచాలి



- కుల వృత్తులను ప్రోత్సహించాలి
- కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి వెల్లడి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** భారతదేశ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను, ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంలో భాగంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఊర్లో గుడి, బడి నిత్యం ఆవశ్యమని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి వెల్లడించారు. స్థానిక సూరపరాజుపల్లిలో శ్రీ రామాలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానిక భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషన చేశారు. రామాలయంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. విజయేంద్ర సరస్వతి స్వామి వాళ్ళ బృందానికి ఆలయ ధర్మకర్త సురపురాజు శివరామరాజు, కేటీ రామరాజులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శివరామరాజు గృహంలో స్థానిక భక్తులతో స్వామీజీ పేరుపేరునా పలకరించి ముచ్చటించారు. అనంతరం భక్తులకు పలు సూచనలు చేశారు ప్రతి ఊర్లో ఆలయాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఆలయ నిర్వహణకు ఎవరూ లేరనే భావన వదిలేయాలని అది భగవంతుడే చూసుకుంటాడని తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహించి వారికి ఆదాయ మార్గాలను చూపించి, సాంకేతిక పరిజ్ఞాన పెరుగుతున్న నేటి తరుణంలో య-ువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కర్మాగారాలను ఏర్పాటు చేయాలన్నారు. బాల్య దశలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించే దిశగా పెద్దలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వగ్రామంలో ఆలయ నిర్మాణానికి సిద్ధపడిన శివరా మరాజును అభినందించారు. ఇలాంటి ఆలయాల ప్రారంభోత్సవాలకు టీటీడీ లాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రగతి పదంలో నడుస్తున్న పీఠాలు ముందుకు రావాలన్నారు. ఈ మహా కుంభాభిషేక కార్యక్రమంలో సురపరాజ శివరామరాజు, కొండూరు తులసీరామరాజు కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, శివరాజు, చెంగల్ రాజు( బిజెపి), మాధవ రాజు, వ్యూహ లక్ష్మీదేవి ఆలయ ధర్మకర్త మాసి కృష్ణమూర్తి, నారాయణ బాబు రాజు, నాగేశ్వరరాజు, సుసివ్, సుజాత, సుషివ్, సుషిత, సుబ్బరాజు, విజయమ్మ, సునీల్, అనిల్,శిరీష, మయూరి, స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యల శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

పత్తి అమ్మకానికి "కప్పాస్ కిసాన్"యాప్ లో...

ఏఓ రుషేంద్ర మణి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులు పత్తి అమ్మటానికి మూడు, నాలుగు రోజుల ముందేగానే ఏ మిల్లు కి, ఏ రోజు వెళ్ళి అమ్మాలి అనుకుంటున్నారో ఆ వివరాలను"కప్పాస్ కిసాన్" యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకోని, తర్వాత పత్తి నీ మిల్లులకు తీసుకెళ్లాలని ఏఓ రుషేంద్ర మణి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలోని రైతులకు ఏఈఓ ప్రియాంక తో కలిసి, ఏఓ రుషేంద్ర మణి రైతులకు కప్పాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్, రైతు వివరాలు నమోదు వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు జనార్ధన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరవేస్తాం

ఉప ఎన్నిక ప్రచారంలో కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతు తెలుపుతూ శుక్రవారం జూబ్లీహిల్స్ లోని మసీదు వద్ద మైనార్టీ సోదరులను కలిసి కారు గుర్తుకే ఓటు వేయాలని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు మైనార్టీల శ్రేయస్సు కోరుకునేదని, మైనార్టీలకు అండగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి, మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..

# అండర్ 19 వాలీబాల్ పోటీలు

ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం




**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 17) :** ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అండర్ 19 జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానం సాధించడం జరిగింది అని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. ఈనెల 14న కరీంనగర్ లోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలలో ధర్మారం మండలం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇందులో పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు జి.పూజ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు వీరిని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు బైకనీ కొమురయ్య మేకల సంజీవరావు విద్యార్థులను అభినందించడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పేలుళ్లను ఆపండి - కాలుష్యాన్ని నివారించండి"

**అనే అంశంపై ఆక్స్ఫర్డ్ అభ్యాస స్కూల్స్ లో అవగాహన ర్యాలీ**




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :**ఈ రోజు ఆక్స్ఫర్డ్ మరియు అభ్యాస స్కూల్స్ విద్యార్థులు తమ చేతిలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో ప్లకార్డులు పట్టుకుని వీధులలో తిరుగుతూ ప్రజల్లో కాలుష్యంపై అవగాహన కల్పించారు. పటాకులు కాల్చడం వల్ల గాలి మరియు శబ్ద కాలుష్యం పెరుగుతుందని, ఇది మన ఆరోగ్యానికి హానికరమని ప్రజలకు వివరించారు.పర్యావరణ హితంగా దీపావళిని జరుపుకోవాలని, పటాకుల వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులు సందేశం ఇచ్చారు.ఈ ర్యాలీలో పాఠశాల కరస్పాండెంట్ బోగ రవి ప్రసాద్ - శ్రీదేవి గార్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు విజయవంతం చేయాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 17 :**బీసీ వర్గాల హక్కుల సాధన కోసం రేపు చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ప్రజలు బంద్ ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్రవ్యాప్త బంద్ ఒక శాంతియుత నిరసన రూపమని బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బీసీల శ్రేయస్సు కోసం పోరాటం కొనసాగుతుందని, సమాజ అభివృద్ధి కోసం ఇది ఒక ఆవశ్యక దశ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతనుచాటాలని ఆయన అభిప్రాయపడ్డారు బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంపు

**SNR ఏజెన్సీ ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జిల్లా విద్యాధికారి, జగిత్యాల ఆదేశాల మేరకు SNR ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపును పరిశీలించిన మండల విద్యాధికారి గంగుల నరేశం. ఆయన మాట్లాడుతు మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకొని, కొత్త ఆధార్ కార్డులు తీయడం, ఆధార్ కార్డులో పుట్టినతేది, పేరు, అడ్రస్ మార్పులు, చేర్పులు చేయడం, ఆధార్ నెంబర్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయడం, కళ్ళు, వేలిముద్రలు మార్చడం మండలంలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేట్ ,ఆధార్ కార్డు లేని విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు తీయుటకు ఇది ఒక మంచి అవకాశం అని,ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, ఆపరేటర్ బెక్కం శేఖర్, సి.ఆర్.పి లు పి.గంగాధర్, జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు

**పాలమూరు డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 17 :** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ సంఘాలు శనివారం చేపట్టే తెలంగాణ రాష్ట్ర బంద్ కు పాలమూరు డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మరియు దేవరకద్ర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు.

# జస్టిస్ గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నిరసన

- **సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ దాడిని ఖండించిన గన్నేరువరం ఎమ్మార్ పీఎస్ రేపాక బాబు**



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మండల అధ్యక్షులు రేపాక బాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం రేపాక బాబు మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి ఈ దాడి ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడిగా పరిగణమిస్తూ ఈ దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా స్వాతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టు లో ప్రజాస్వామ్యక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జి విచారణ జరిపించాలి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ గన్నేరువరం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన చేపట్టి తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్లేపల్లి సురేష్ మాదిగ జక్కనపల్లి రాజకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి కొమురయ్య మాదిగ ఎదిరి వినయ్ బామ్మండ్ల ప్రమీల కూన బిక్షపతి నగునూర్ కొమురయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరల పై అవగాహన



- **విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరల పై అవగాహన సదస్సు**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** ఈ రోజు ZPHS ధరూర్ క్యాంప్ పాఠశాలలో పోలీస్ శాఖ వారిచే సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు మురళి గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చిన ఎలాంటి లింక్ ఓపెన్ చేయకూడదని, ఇంట్లో తల్లిదండ్రుల ఫోన్ వాడేటపుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒకవేళ ఏదైనా సైబర్ క్రైమ్ జరిగి మన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్లైయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్ మరియు బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్ మరియు జలీల్ పాల్గొన్నారు.

# వాహన భద్రతలో సరికొత్త ఆవిష్కరణ డాడిస్ రోడ్డు

- **జిల్లా రవాణా అధికారి చేతులమీదుగా డాడిస్ రోడ్ ప్రాంచేజ్ ప్రారంభం**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** జగిత్యాల జిల్లా తాటిపల్లి RTO కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ డాడీస్ రోడ్ ఫ్రాంచైజ్ ను ప్రారంభించి డాడిస్ రోడ్ క్యుఆర్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆప్ జగిత్యాల జిల్లా సేల్స్ మేనేజర్ లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామి లు వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరణ ఇచ్చారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు.వివరాలు తెలుసుకున్న డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం. శ్రీనివాస్ మాట్లాడుతూ డాడిస్ రోడ్ ఆప్ ఒక అద్భుతమని గోల్డెన్ అవర్స్ లో వాహన దారులకు రక్షణ కవచంలో ఉపయోగపడే కాపాడుతుందని ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి మరియు జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామి లకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ లకు అభినందనలు తెలిపారు. అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్ ను జిల్లాలో వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎం.వి.ఐ సిహెచ్ రామరావు,డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్,పర్వతం సతీష్,పర్వతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామాపురం లో ఆర్ ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



- **24 గంటలు అందుబాటులో పెట్రోల్, డీజల్: కె రమాదేవి రాజగోపాల్ రెడ్డి**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలో సి రామాపురం లో తిరుపతి ..పచ్చికాపల్లం ప్రధాన రహదారి వద్ద లిటిల్ ఏంజెల్స్ విద్యాసంస్థల అధినేత కె రమాదేవి రాజగోపాల్ రెడ్డి కుమార్తెలతో కలిసి ఆర్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు. వినియోగదారులకు నాణ్యమైన ఆయిల్ అందిస్తామన్నారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే నాణ్యమైన ఆయిల్ అందిస్తామన్నారు. మండల ప్రజలతోపాటు తిరుపతి, వెదురు కుప్పం మండల ప్రజలకు ఎప్పుడు ఈ యొక్క ఫిల్లింగ్ స్టేషన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి రామాపురం సర్పంచ్ కె సుబ్రహ్మణ్యం రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు కొట్టే నరసింహా రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, కొల్లం గుంట మునిరామిరెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, వివిధ విద్యాసంస్థలు అధినేతులు శ్రీకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రవీంద్ర రెడ్డి,ఓ వెంకట రమణ రెడ్డి, తమ్మినేని వెంకటేశ్వర్లు, రఘు,తిరుపతి డివిజనల్ రీటైల్ సేల్స్ మేనేజర్ జయంత్ కుమార్, ఐఓసియల్ సేల్స్ మేనేజర్ ప్రభాకరన్, తిరుపతి డివిజనల్ ఐఓసియల్ చీఫ్ మేనేజర్ సత్యనారాయణ,యం శేఖర్ రెడ్డి, మేనేజర్ జనార్ధన్, బత్తి రెడ్డి గారి ముని కృష్ణారెడ్డి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి?
- దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు):** భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారిపై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ గారి స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు సీనియర్ నాయకులు నక్క సతీష్ నియోజకవర్గ ఇంచార్జి బొల్లరపు దివాకర్ ఉమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, విద్యార్థులు,నవీన్,రాజేష్,పవన్,కల్యాణ్,రాజు,శశి,వంశీ,అనిల్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ను విజయవంతం చేద్దాం



- టీ భీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు -హరి అశోక్ కుమార్

**నేటి సాక్షి జగిత్యాల టౌన్(పూరెళ్ల బాపు):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏ సి 18 శనివారం రోజు న తలపెట్టిన తెలంగాణ బంద్ జగిత్యాల జిల్లా లో జయప్రదం చేయాలని టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో టీ బీ సీ జేఏ సి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీసీ బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి రాజ్యాంగ సవరణ తో బీసీ బిల్లు కు చట్ట భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ ఎల్ పి పై సుప్రీం కోర్టు తాజా నిర్ణయం దురదృష్టకరమన్నారు. ఈ బంద్ లో బీసీ లు పార్టీలకతీ తంగా పాల్గొని బీసీ ల సత్తా ఏమిటో చూపించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, కార్యదర్శి ములస్తం శివప్రసాద్, ఉపాధ్యక్షులు వెల్ ముల ప్రకాష్ రావు,విద్యార్థి జేఏ సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, లీగల్ సెల్ అధ్యక్షులు కే. రగు నందన్, మీడియా కన్వీనర్ గంగాధర్,జిల్లా, డివిజన్, మండల, శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చారాల ప్రారంభమైన కబడి పోటీలు

- చారాల ప్రారంభమైన కబడి పోటీలు ప్రారంభించిన గువ్వల రమేష్ రెడ్డి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 17 :** ఎస్ జి ఎఫ్ ఐ క్రీడల్లో భాగంగా ఈరోజు జడ్పీహెచ్ఎస్ చారాల వేదికగా పలమనేర్ డివిజన్ అండర్ 14, 17 బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను శ్రీ గువ్వల రమేష్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది.. ఈ పోటీలు పలమనేర్ డివిజన్ కింద ఉన్నటువంటి 10 మండలాల నుండి 44 టీంలు పాల్గొనడం జరిగింది.. గెలుపొందిన టీమ్స్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి అండర్ 17, బాలికలు చౌడేపల్లి మండలం విన్నర్స్ వీకోట మండలం రన్నర్స్ అండర్ 17 బాలురు సదుం మండలం విన్నర్స్ చౌడేపల్లి మండలం రన్నర్స్ అండర్ 14 బాలికలు పలమనేర్ విన్నర్స్ గంగవరం రన్నర్స్ అండర్ 14 బాలురు పలమనేర్ విన్నర్స్ వి కోటర్ అనర్స్ టోర్నమెంట్ ఫలితాలు పై విధంగా ఉన్నవి.. ఈ టీంలు అన్నిటి నుండి డివిజనల్ స్థాయి టీం ని సెలెక్ట్ చేయడం జరిగింది. ఆ ఫలితాలు దానికి సంబంధించిన లిస్టు వివరాలు అన్నీ కూడా పిడిఎఫ్ గ్రూపులో పంపడం జరిగింది చూడగలరు అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ గువ్వల రమేష్ రెడ్డి గారు పాల్గొని క్రీడాకారులకు అందరికీ రుచికరమైనటువంటి భోజన సౌకర్యమును, త్రాగునీరు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేణుక మేడం గారు, అలాగే గ్రామ పెద్దలు బాబు గారు, రిటైర్డ్ పిడి రామచంద్ర గారు, చారాల పాఠశాల పిడి రాజేంద్ర, మండల కోఆర్డినేటర్ శ్రీ వెంకటేష్ గారు, శశి సార్, నూరు సార్, అజయ్ డివిజనల్ లో ఉన్నటువంటి అన్ని పాఠశాల పిడి పీఈ టి లు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేశారు

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి అనాగరికం




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 17 :** సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి అనాగరికమని ఎంఆర్పిఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకుడు పగడాల గోవిందు నియోజకవర్గ నాయకుడు నరసింహులు అన్నారు శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో జస్టిస్ డిఆర్ గగోయ్ పై జరిగిన దాడికి యావత్ భారతదేశం తలదించుకునేలా ఉందన్నారు విదేశీ ఉగ్రవాదులు మన దేశంలోనే దొంగచాటుగా చొరబాటు చేసే వందలాది మందిని చంపుతున్నారని ఈ దేశంలో నాలుగు శాతం ఉన్న కొంతమంది మత ఉగ్రవాదులు ఈ దేశ రాష్ట్ర అతిని ఒకవైపు అవమానిస్తూ మరోవైపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీహార్ పై చెప్పులు విసురుతున్నారని విదేశీ ఉగ్రవాదులకు ఈ దేశంలో ఉన్న మత ఉగ్రవాదులకు తేడా లేదని అన్నారు ఇలాంటి సంఘటనలో దేశంలో ఉన్న ప్రజల పక్షాన ఎమ్మార్పీఎస్ నిలబడి పోరాటం చేస్తామని తెలియజేశారు అనంతరం తాసిల్దార్ పార్వతికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, రెడ్డప్ప మల్లికార్జున సుబ్రహ్మణ్యం చిన్న సుబ్రహ్మణ్యం రవి నాగరాజా గంగాధర నరసింహులు ధనంజయ రెడ్డప్ప హరి నరసింహులు రామయ్య శంకరమ్మ నరేష్ మురళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ లో సమావేశం

## కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులారా శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో సమావేశం



**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 17 :**రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీల నియామకం ప్రక్రియ చేపట్టింది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షుల నియామకాలు జరుగుతున్నాయి. మన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం మన ఉప్పల్ నియోజకవర్గంలోని పార్టీ నాయకుల అభిప్రాయాలను సైతం స్వీకరించడం జరుగుతుంది ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ గా డా. అంజలి నింబాల్కర్ రానున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీరస్తు కన్వెన్షన్ శిల్పా శిల్పారామం దగ్గర ఉప్పల్ పదాలలో ఈ కార్యక్రమం జరగనున్నదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తెలియజేశారు.

# ప్రారంభమైన హెూమియోపతి ఎక్స్పో 2025

## ముఖ్య అతిథులు మనీలాల్ ఎమ్మెన్నార్ కాలేజ్ ప్రిన్సిపల్ సంగారెడ్డి గోరంటాల చంద్రశేఖర్




**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 17 :** రామంతపూర్ లో గల హెూమియోపతి కాలేజీలో ఏర్పాటు చేసిన హెూమియోపతిఎక్స్పో కార్యక్రమాని శుక్రవారంఉదయం 10 గంటలకు ప్రారంభించారు మొదటగా సాంస్కృతి కార్యక్రమాలతో ప్రారంభమై అనంతరం ప్రార్థన తదుపరి ఎక్స్పో గురించి కళాశాల ప్రిన్సిపల్ అండ్ లింగరాజు ముఖ్య అతిథులు మనీలాల్ ఎమ్మెన్నార్ కాలేజ్ ప్రిన్సిపల్ సంగారెడ్డి గోరంటాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొని తొమ్మిదో తరగతి పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశంలో మాట్లాడుతూ బి హెచ్ ఎం ఎస్ ఈక్వల్ టు ఎంబిబిఎస్ అని ప్రతి ఒక్కరు బిహెచ్ఎంఎస్ ఇంపార్టెంట్ ఇచ్చి ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాంస్కృత కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు కళాశాల ప్రిన్సిపల్ లింగరాజు సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు స్కూల్ తొమ్మిదవ పదవ తరగతి విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కర్నూలు పర్యటనలో ప్రధాని కి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే

## రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మోడీ , ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన



**నేటి సాక్షి కర్నూలు అక్టోబర్ 17 :** ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి ఉదయం ఓర్వకల్లు ఎయిర్పోర్టులో నేను ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు. అనంతరం నన్నూరు సమీపంలోని సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొన్నారు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు. ఈ సభ వేదికగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మోడీ , ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఉప్పెనలా ప్రజలు తరలివచ్చి ఎంతో ఆసక్తిగా నరేంద్ర మోడీ గారి సందేశం విన్నారు. కర్నూలు జిల్లాలో ప్రధాని మోడీ గారి పర్యటన విజయవంతంగా ముగిసింది.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# జి ఎస్టీ వి ఫార్మర్స్ పై ప్రత్యేక వర్క్ షాప్

- **సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల లో జి ఎస్టీ వి ఫార్మర్స్ పై ప్రత్యేక వర్క్ షాప్**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రాపురం కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిఎస్టి ఫార్ములా అమలులోకి తెచ్చింది అందులో భాగంగా జీఎస్టీ ఫార్మర్స్ పై ప్రత్యేక వర్క్ షాప్ ను మండల పరిధిలోని ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసి కళాశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ రీఫార్మ్, సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి జిఎస్టిపై నిపుణులు సింహాద్రి మన్నెం ప్రధానవక్తగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎస్టి సంస్కరణలు గూర్చి వివరిస్తూ వాటి ప్రభావం, ప్రయోజనాలు అదేవిధంగా విద్య, వ్యాపార రంగంలో వాటి ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు అనంతరం కళాశాల పరిపాలనా డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాప్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక, పన్ను వ్యవస్థలపై అవగాహన పెంచడానికి దోహదం పడుతుందని తెలిపారు వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు జిఎస్టీ సంస్కరణలు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి కి ఘన సన్మానం



**నేటి సాక్షి జిన్నారం (గుమ్మడిదల) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామస్తులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,ని ఘనంగా సన్మానించారు.గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, గ్రామ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం, గ్రామంలో నూతన దేవాలయాల నిర్మాణం,మరమ్మతులకు ఆర్థిక సహాయం అందించడం, గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో అంత్యక్రియల సహాయం, బీదవారి వివాహాలకు ఆర్థికంగా, పుస్తే మెట్టల సహాయం, అలాగే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అండగా ఉన్నందుకు గ్రామ పెద్దలు ఈ సన్మానం చేపట్టారు. గోవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూసమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి ప్రకాష్, గ్రామ పెద్దలు భాస్కర్ గౌడ్, సత్యనారాయణ, కే రవి, వీరయ్య, రాజు, నీరుడి శ్రీనివాస్, యాటపెద్ద భాస్కర్, ఎం శ్రీనివాస్, టి.ప్రవీణ్ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, కుంకుమ పూజలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 17.10.2025, ఆశ్వీయుజ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వొడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, సంధ్య, అన్నపూర్ణ, భాగ్య, వాణి, రమాదేవి, చంద్ర కళ,త్రివేణి, సునీత, అర్చన, గంగమ్మ, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఇటీవల భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము దాసు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి గద్దల సత్యం మాదిగ, బీసీ నాయకులు యర్రమాద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ సిబ్బంది సిపిఆర్‌లకు అవగాహన




- **108 అంబులెన్స్ సిబ్బంది సిపిఆర్‌లకు అవగాహన సదస్సు**

**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 17 :** నారాయణపేట జిల్లా:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 13 నుండి 17 వరకు "సీపీఆర్ అవగాహన వారం"గా నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం – ప్రతి వ్యక్తికి గుండె ఆగిపోయిన సమయంలో తక్షణ స్పందన ఎలా ఇవ్వాలో తెలియజేయడం, ప్రాణరక్షణ శృంఖలాన్ని ప్రారంభించేందుకు అవసరమైన దశలను నేర్పడం. సీపీఆర్ అనేది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే కీలక ప్రక్రియ. గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆడకపోవడం వంటి సందర్భాల్లో సమయానికి సీపీఆర్ అందించడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడుకోవచ్చు అని, ఈరోజు నారాయణపేట జిల్లా 108 అంబులెన్స్ సిబ్బంది ద్వారా ఈరోజు నారాయణపేట లోని ప్రధాన అంబేద్కర్ చౌరస్తా వద్ద మరియు ఆర్టీసీ బస్టాండ్ వద్ద మరియు చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మరియు ప్రజలకు సిపిఆర్ పై అవగాహన మరియు సలహాలు సూచనలు చేశారు, నారాయణపేట జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర గారు మరియు108 అంబులెన్స్ సిబ్బంది గుండె నొప్పితో బాధపడి సుహా తప్పిపోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలని అనే అంశంపై ప్రజలకు వాళ్లకు క అర్థమయ్యే విధంగా ప్రజలకు వివరించారు అట్లాగే అత్యవసర సమయాల్లో 108 కి కాల్ చేయండి:వెంటనే అత్యవసర వైద్య సేవలకు (108 అంబులెన్స్) కాల్ చేసి సహాయం కోరండి. అంబులెన్స్ సహాయం వచ్చేంతవరకు వెంటనే మీరు వ్యక్తి శ్వాసని పరిశీలించండి:బాధితుడి ఛాతి కదులుతుందా, శ్వాస వినిపిస్తుందా చూడండి. శ్వాస లేకపోతే వెంటనే సీపీఆర్ ప్రారంభించండి.సహాయం వచ్చే వరకు కొనసాగించండి: వైద్య సిబ్బంది వచ్చే వరకు లేదా బాధితుడు కదలడం, శ్వాస తీసుకోవడం ప్రారంభించే వరకు సీపీఆర్ ఆపకండి. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర గారు మాట్లాడుతూ "సీపీఆర్ నేర్చుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరం. ఇది అత్యవసర పరిస్థితుల్లో ఎవరి ప్రాణాన్నైనా రక్షించగలదు.""ప్రతి ఒక్కరూ సీపీఆర్ నేర్చుకుందాం – ఒక నిమిషం లోపు స్పందిస్తే ఒక ప్రాణం కాపాడవచ్చు!" ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది, టెక్నీషియన్స్ అబ్దుల్ అసాద్, భీమ్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సీనియర్ నాయకుడు సంతోష్ కుమార్...**



**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా.కొల్చారం :** నేడు నిర్వహిస్తున్న బీసీ బందును విజయవంతం చేయండి బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దతించాల్సిందే. జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే స్థానిక ఎన్నికలలో బుద్ధి చెప్పాలని బీసీలను మోసం చేస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని కొల్చారం మండల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు భారతీయ రాష్ట్ర సమితి శనివారం నాడు నిర్వహించిన బందుకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపారని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రతి దగ్గర బీసీలకు అన్యాయమే జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని స్థానిక ఎన్నికలలో బీసీలు అంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు మండల వ్యాప్తంగా ఉన్న టిఆర్ఎస్ నాయకులు మద్దతుగా ముందుకు వస్తున్నారని శనివారం నిర్వహిస్తున్న బీసీ బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 17 :** మండల కేంద్రమైన చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రసంగించారు ఎంపీడీవో లీలా మాధవి ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరిలు ప్రసంగిస్తూ బాలికల సాధికారత వారి శక్తి లింగ సమానత్వము ఫోక్సో చట్టం గురించి వివరించారు అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు ఎంఈఓ లు తిరుమలమ్మ కేశవరెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రాధమ్మ మండలంలోని అధికారులు బాలికలు పాల్గొన్నారు

# ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీపావళి పండుగ ప్రాశస్త్యాన్ని తెలుపుతూ, విద్యార్థులు వివిధ పాత్రల్లో వేషధారణ వేసి అందరినీ ఆకట్టుకున్నారు. సత్యభామ పాత్రలో కె.గీతాంజలి, శ్రీకృష్ణుడి పాత్రలో పి.సాగర్ జార్జ్, రుక్మిణి పాత్రలో ఆర్. ఎప్సీబా నరకుని పాత్రలో యం.డి.అతీఫ్, నారదుని పాత్రలో యం.చరణ్ లు చక్కగా నటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్.లీమా మేరీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ రాణి ఉపాధ్యాయులు బైరం సత్యనారాయణ, డాన్స్ మాస్టర్.సమీర్, భీష్మారెడ్డి, చంద్రశేఖర్, శ్రీను, జాన్ పీటర్, కిషన్, దుర్గ, సునీత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# శాతాల్ల నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలి



**నేటి సాక్షి ధర్మపురి :** తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరుడుగట్టిన కాంగ్రెస్ వాది నిజం చెప్పాలంటే ఒక నిజమైన కార్యకర్త మీ లాటి కార్యకర్త కోల్పోవడం మాకు చాలా బాధ కు గురిచేస్తుంది అని నీటి పారుదల సంఘం చైర్మన్ వావిలాల ప్రకాష్ సంతాపం తెలిపారు కార్యకర్త కాదు కుటుంబంలో ఒక సభ్యున్ని కోల్పోయిట్టుంది అని ప్రగాఢ సంతాపం తెలిపారు,

# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆకట్టుకున్న క్యాంపస్ ఎకో బజార్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో క్యాంపస్ ఎకో బజార్ అందరినీ ఆకట్టుకుంది సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ నేషనల్ గ్రీన్ కోడ్ మరియు రామకృష్ణ కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో కాలేజీ ఆవరణంలో ఈరోజు ఎకో బజార్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పర్యావరణానికి హాని కలవకుండా తయారుచేసిన వస్తువులను ప్రదర్శించడంతోపాటు వాటిని విక్రయించారు కార్యక్రమంలో చేతి అల్లికలతో తయారుచేసిన బ్యాగులు ఆర్గానిక్ కూరగాయలు ఆహార పదార్థాలు స్వదేశీ దీపావళి వస్తువులు మట్టితో తయారుచేసిన పాత్రలు తృణధాన్యాలతో తయారుచేసిన తిను బండారాలు పేపర్స్ తో తయారుచేసిన అందమైన పూల అలంకరణ వస్తువులు మరియు చెక్కతో తయారు చేసిన కీ చైన్లు మరియు నేమ్ ప్లేట్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి

### ఆరోగ్యమే మహాభాగ్యము అనడానికి ప్రతి రూపమే మనము ప్రకృతిని కాపాడడం

ప్రకృతిని కాపాడమంటే మన వంతుగా వాటికి ఏమో చేయాల్సిన అవసరం లేదు కానీ వాటికి హాని కలిగించే ప్లాస్టిక్ ని వాడకుండా ఉంటూ ప్లాస్టిక్ రహిత వస్తువులను మాత్రమే వినియోగించేలాగా విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించినట్లయితే అది రేపు రాబోయే రోజులలో వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ రహిత కుటుంబం గా ముందుకు సాగుతారని ఈ ఎకో క్లబ్ లో నిర్వహించిన వివిధ రకాల స్టాల్స్ ని కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ గారు డైరెక్టర్ పల్లెల నరేష్ గారు మరియు ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి స్టాల్ వద్ద విద్యార్థులు తయారు చేసిన వస్తువులతో పాటు వారు ఎలా తయారు చేశారు వాటి వల్ల ఉపయోగాలు ఏంటి అని అడిగి తెలుసుకుని రాబోయే రోజులలో వీటిని వినియోగిస్తూ మీరు అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచిస్తూ ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని అన్ని కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులతో పాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ ఎకో బజార్లో ఏర్పాటు చేసిన పర్యావరణ రహిత వస్తువుల ప్రదర్శనను చూసి ఆనందించారు అదేవిధంగా వారు కూడా రాబోయే రోజులలో ప్లాస్టిక్ రహిత సమాజానికై తమ వంతుగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ గారు స్టాల్స్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థి కూడా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేసి వారి ప్రతిభను మెచ్చుకున్నారు అదేవిధంగా ఇంత చక్కటి కార్యక్రమం జగిత్యాల జిల్లాలో మా రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ విద్యార్థి దశలోనే వారికి విద్య నైపుణ్యాలే కాకుండా ప్రకృతిని పరిరక్షించే క్రమంలో సమాజ సేవలో వారు భాగస్వాములు అయ్యేవిధంగా అధ్యాపకులు విద్యార్థులకు ఇలాంటి మంచి విషయాలు చెప్తూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా సమాజసేవలో భాగస్వామ్యుడు అయినప్పుడే తనతో పాటు తన కుటుంబానికి దేశానికి ఈ ప్రపంచానికి ఒక శక్తి లాగా ఎదుగుతారని ప్రతి విద్యార్థి కూడా పర్యావరణ రహిత ఉపయోగిస్తూ స్వచ్ఛమైన గాలి నీరును కలుషితం కాకుండా చూడాలని అలాగే మనము ఈ భూమిపై నివసిస్తున్న ఏ ప్రాణి కూడా ప్రకృతికి హాని కలిగించదు కానీ కేవలం మానవుడు మాత్రమే తన అవసరాల రీత్యా లేదా ఒక లగ్జరీ లైఫ్ జీవించడం కోసమో మనం ప్రకృతికి హాని కలిగించే వస్తువులను ఉపయోగిస్తున్నాము కానీ అందరూ ఆలోచించి రాబోయే రోజులలో ప్లాస్టిక్ ను మనం ఉపయోగిస్తే మన ముందు తరాలకు ప్రకృతి నుంచి అనేక వైపరీత్యాలు ఏర్పడి అనారోగ్య సమస్యలతో పాటు అనేక సమస్యలు వస్తాయని వాటన్నిటిని నిలదొక్కుకొని మన ముందుకు సాగాలంటే ఈ రోజు నుంచే మనం ప్లాస్టిక్ రైతు సమాజాన్ని సాధించడంలో ముందుండాలని అందులో మా విద్యాసంస్థలు ముందు ఉంటాయని తెలియజేశారు.

# వైఎస్ఆర్సీపీ యువజన విభాగంతో సజ్జల కీలక భేటీ



- రాష్ట్ర వ్యాప్తంగా హాజరైన యువజన విభాగం నేతలు
- చంద్రగిరి నుంచి హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా అధ్యక్షతన జరిగిన పార్టీ యువజన విభాగం సమావేశంలో యువనేతలు అందరూ పాల్గొన్నారు. ఆ తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి గారితో జరిగిన సమావేశంలో యువజన విభాగం కమిటీలతో పాటు ముఖ్యనేతలు అందరూ హాజరై పార్టీ పరిస్థితులపై చర్చించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలపై ఆయనకు సుదీర్ఘంగా వివరించారు. అనంతరం ఇప్పటి వరకు చేసిన ప్రజా ఉద్యమాలను, సాధించిన పురోగతి తదితర అంశాలపై అందరూ కలసి చర్చించడం జరిగింది.. ఈ సమావేశంలో చంద్రగిరి నియోజకవర్గం నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరవగా యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌లు బైరెడ్డి సిద్దార్థరెడ్డి, కారుమూరి సునీల్ కుమార్, అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైస్ ప్రెసిడెంట్‌లు స్వరూప్, షేక్‌షాపుల్ల, మెరుగు చందన్, ప్రతుల్, జోనల్ ప్రెసిడెంట్‌లు పాల్గొన్నారు..

# ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూపండి

- ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించండి
- రూల్ ఆఫ్ రిజర్వేషన్ను నిక్కచ్చుగా పాటించండి
- అలసత్వం వహిస్తే ఉపేక్షించం
- సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలకు చేరువ చేయండి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు :** ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలనీ.., వారికి సంబంధించిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూపాలనీ జిల్లా యంత్రాంగానికి సూచించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్. అలసత్వం వహిస్తే ఉపేక్షించేదేలేదని వారు హెచ్చరించారు. చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన డి.వి.యం.సి. సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ హాజరై.., దళితుల సమస్యలకు సంబంధించిన పలు అంశాలను సుదీర్ఘంగా లోతుగా చర్చించారు. .దళిత సంఘాల నేతలు డి.వి.యం.సి.మీటింగ్లో లేవనెత్తిన అంశాలను సావధానంగా విన్న ఎంపీ , జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు.. ఇందుకు సానుకూలంగా స్పందించారు. రాజ్యాంగబద్ధంగా.., ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ.. అస్పృశ్యతకు తావు లేకుండా పాలన చేస్తున్న ఎన్డీఏ సర్కార్ హయాంలో.., ఇలాంటి పోకడలు మంచిది కాదని, మరి ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిని ఉపేక్షించవద్దని,.. దళితులను అవమాన పరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అని జిల్లా యంత్రాంగాన్ని హెచ్చరించారు. అదేసమయంలో బాధితులు కూడా సరైన ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించి న్యాయాన్ని పొందాలని తెలియజేశారు.తమకు జరిగిన అన్యాయాన్ని ఎస్సీ, ఎస్టీలు చట్టపరంగా.., పోలీసు శాఖ, లేదా.. జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడంలో ఎక్కడ వెనకాడవద్దంటూ హితబోధ చేశారు. ఇక పోతే సిబిల్ స్కోర్ పేరుతో దళితులకు రుణాలను మంజూరు చేయకుండా జాప్యం చేయవద్దని ఎంపీ దగ్గుమళ్ళ , ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బ్యాంకర్లను కోరారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసి దళితులకు బాసటగా నిలవాలన్నారు.

### డి.వి.యం.సి. సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండా ప్రకారం

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, చర్చించారు. పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతేకాకుండా జరగబోయే డీ.వి.యం.సి.సమావేశం సమయానికి ఎస్సీ ఎస్టీల సమస్యలకు పరిష్కార మార్గాలని చూపి.., అందుకు సంబంధించిన డేటాను సభ మందు ఉంచేందుకు సన్నద్ధం కావాలని, ప్రతి అంశం పై అవగాహనతో ఉండాలని చెప్పారు.

### ప్రజా సంక్షేమం కోరి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వా ప్రవేశపెట్టిన అభివృద్ధి,

సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలకు చేరువ చేసి , ఎస్సీ ఎస్టీ సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడాలని ప్రభుత్వ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా సంక్షేమ పథకాలను ఎస్సి, ఎస్టిలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లాలో ఎస్సీ కాలనీలకు సంబంధించి, స్మశాన వాటికల అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి 10 లక్షలు,జడ్పీ నిధుల నుంచి 20 లక్షల సహాయాన్ని అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్.., డివిఎంసి సభ్యులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలను సందర్శించి.., సమస్యలను గుర్తించినచో తమకు నివేదికలు నాకు అందజే యాలన్నారు. కాణిపాకం ఆలయము నందు శానిటేషన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది పై పలు ఫిర్యాదులు అందయని, విచారణ అధికారిగా చిత్తూరు ఆర్డీవో రెండు రోజులలో నివేదికలను అందజేస్తారనీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియజేశారు.త్వరలో గాంధీ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ తెలియజేశారు. ఎస్సీ ,ఎస్టీ, అత్యా నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందనీ చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలమనేర్ ఆర్డీవో భవాని, నగిరి ఆర్డీవో అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డిఎస్పీలు అలాగే డివిఎంసి సభ్యులు బి మునీంద్ర నాయక్, వి రాజ్ కుమార్, టి వరలక్ష్మి, జీవి రమణ, సింహం పత్రిక , ఎం శేషాద్రి, కే శంకర్, ఎస్ మునుస్వామి, విజయ భాస్కర్ ,దామోదరం, రఘురాం, ఎస్ రవి, ఏ కుమార్, సారథి, గిరిజన సంక్షేమ అధికారి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు,

# చారాల లో కబడ్డీ కూత...

### 14 వ డివిజనత స్థాయి కబడ్డీ పోటీలు



**నేటి సాక్షి న్యూస్ చౌడెపల్లి అక్టోబర్ 17 :** మండల కేంద్రమైన చారాలలో శుక్రవారం నిర్వహించిన అండర్ 17 అండర్ 14 డివిజనల్ స్థాయి కబడ్డీ పోటీలలో పలువురు విజేతలుగా నిలిచారు వారి వివరాలు అండర్ 17 బాలికలు చౌడేపల్లి మండల విద్యార్థులు గెలుపొందగా వీకోట మండలం రన్నర్స్ గా నిలచారు బాలుర విభాగంలో సదుం రెండవ స్థానంలో చౌడేపల్లి అండర్ 17బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో పలమనేరు ద్వితీయ స్థానంలో గంగవరం అండర్ 14 విభాగంలో బాలురు పలమనేరు విన్నర్స్ వీకోట నిలిచారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పాల్గొని క్రీడాకారులు అందరికీ రుచికరమైన భోజన వసతి కల్పించారు మంచినీటి వసతి ఏర్పాటు చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక గ్రామ పెద్దలు బాబు నాయుడు విశ్రాంత పీడీ రామచంద్ర చాలా పాఠశాల పిడి రాజేంద్ర మండల కోఆర్డినేటర్ వెంకటేష్ శశి నూర్ అజయ్ డివిజన్లో ఉన్నటువంటి అన్ని పాఠశాలల పీడీలు పీఈటీలు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న బీసీ జే ఏ సి రాష్ట్ర వ్యాప్తంగా బంద్



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది.రామగుండం ప్రాంతంలో కూడా ఈ బంద్ విజయవంతం కావడానికి ప్రజలందరూ సహకరించాలని రామగుండం బీజేపీ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము.బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ప్రజా ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.బీసీలకు న్యాయం చేయాలనే దృఢ సంకల్పంతో బీజేపీ పార్టీ నిరంతరం కృషి చేస్తోంది. బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి, 27 మంది బీసీ మంత్రులను నియమించిన పార్టీగా బీజేపీ గుర్తింపు పొందింది.అలాగే బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించిన పార్టీ కూడా బీజేపీనే.బీసీల సంక్షేమం కోసం కులగణన జరిగి న్యాయం జరిగేవరకూ బీజేపీ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని అన్నారు.

# శ్ర శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి తైలాభిషేకం,

### ప్రదోష పూజలుసాయంత్రం 4 గంటలకు ఆరంభం: ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో శనివారం శని త్రయోదశి సాయంత్రం నాలుగు గంటలకు ఆరంభం అవుతుందని ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి తైలాభిషేకం శివునికి ప్రదోష పూజలు శాంతిహోమాలు అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేస్తామన్నారు.శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# రాష్ట్ర బంధు పిలుపు కు దళిత హక్కుల పోరాట సమితి మద్దతు




**నేటి సాక్షి :** పెగడపల్లి మండల కేంద్రంలో DHPS ( దళిత హక్కుల పోరాట సమితి ) ఆధ్వర్యంలో ఈనెల 18 న బిసి JAC ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంధు పిలుపు కు దళిత హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు పెగడపల్లి మండల కేంద్రంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ DR. BR. అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో DHPS జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42'/. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర BJP అధికార ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి అమలు చేయాలని కోరారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను నిరాశ పరిచినదని ఆవేదన వ్యక్తం చేశారు. 42'/. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలయితే విద్యార్థులకు, రాజకీయ నిరుద్యోగులకు, నిరుద్యోగ యువతి యువకులకు పేద,బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. రేపటి బందుకు దళిత కుల పోరాట సమితి ప్రత్యక్షంగా పాల్గొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, DHPS జిల్లా ఉపాధ్యక్షుడు రాచర్ల సురేష్, గర్వందుల రాజశేఖర్, జుట్టు శేఖర్, సిగిరి రాజకుమార్, సిపెల్లి బాబు, పాదం కొమురయ్య, బైర రాజయ్య, తోడేటి సంజీవ్, మహమ్మద్ నబి, బొమ్మన సతీష్, జూపాక అరవింద్, ఆవుల తిరుపతి. బొమ్మెన రవి, MD మౌలానా. బొమ్మన రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్ల సాధనకై బీసీ బందుకు పిలుపు

- **బీసీ రిజర్వేషన్ల సాధనకై బీసీ బందుకు పిలుపునిచ్చిన నీరటి రాజ్ కుమార్**

**నేటి సాక్షి జగిత్యాల :** జిల్లా పెగడపల్లి మండల జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 18న రాష్ట్రవ్యాప్త బందుకు మద్దతుగా మండలంలోని బీసీ కుల బంధువులు బీసీ జనాభా కు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లకు సాధించు కునేందుకు మండలంలోని బీసీ కుల బాంధవులు రాజకీయ పార్టీలకు అతీతంగా బందులో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కొందరు రిజర్వేషన్లు వ్యతిరేకులు హైకోర్టు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి బీసీలకు జనాభా ప్రతిపదికను రావలసిన రిజర్వేషన్ల హక్కులను అడ్డుకుంటున్నారు అలాగే బీసీలకు జనాభా ప్రకారం 65



శాతం ఉన్న వారికి 65% రిజర్వేషన్ ఇవ్వాలని బీసీల తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు మండలంలోని వ్యాపార సముదాయాలు పాఠశాలలో వివిధ రంగాల వారు బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు మూసివేయాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు చెట్ల రాజు కోశాధికారి గంగుల కొమురెల్లి కార్యదర్శి పుల్కం జలపతి బీసీ సీనియర్ నాయకులు చిందం తిరుపతి ముల్క రాజేశం చింత కింది కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 17 :** నారాయణపేటజిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాడి జరిగిన సంఘటనకు నిరసనగా మాన్ శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు తెలియ జేయడమైనది అందులో భాగంగా ధన్వాడ మండల కేంద్రంలో తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగినది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ దాడి చేసిన దుండగులు వెంటనే అరెస్టు చేయాలి వారిపై ఢిల్లీ ప్రభుత్వం కఠినంగా చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకు స్తమాధిగారి ఆదేశాల మేరకు ఈరోజు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య వారితో పాటు ధన్వాడ మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఊసు తిమ్మయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపూడి నరసింహులు జంగిడి ఆంజనేయులు బిఎస్పి నాయకులు గుర్రం రాజు జడల రాజు శ్రీనివాసులు సురేష్ భరత్ వెంకటేశు బాలు తిప్పన్న జడల శ్రీనివాసులు, మహేష్, కడప అన్న తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో

- **తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను టిటిడి అధికారులతో కలిసి శుక్రవారం టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నవంబర్ 15 లోపు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తుల రద్దీ నేపథ్యంలో ముందస్తుగా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చలువపందిళ్లు, రంగోలీలు, క్యూలైన్లు, బారికేడ్లు తదితర ఇంజినీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వాహనసేవల్లో పాల్గొనే ఇతర రాష్ట్రాల కళాబృందాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. శుక్రవారపు తోటలో పుష్పప్రదర్శనశాలతోపాటు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని ముందుగా అంచనా వేసి అన్నప్రసాదాలను తయారు చేసుకోవా లన్నారు. భక్తులకు సరిపడా తాత్కాలిక, మొబైల్ మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలని, మెరుగ్గా పారిశుద్ధ్యం ఉండాలని జెఈవో సూచించారు. భక్తులకు వైద్యసేవలు అందించేందుకు వైద్యులు, పారామెడికల్ సిబ్బందితోపాటు అంబులెన్సులు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. టీటీడీ నిఘా,



భద్రతా అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమితీర్థం రోజున భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు, పారిశుద్ధ్యం పనులకు అదనపు సిబ్బందిని నియమిం చుకోవాలన్నారు. పంచమితీర్థం రోజున విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, పూడి వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వెలుపలికి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. టిటిడి జేఈవో అధికారులతో కలిసి పద్మసరోవరం, నాలుగు మాడ వీధులు, తోళ్ళప్ప గార్డెన్స్, ఫ్రైడే గార్డెన్స్, ఎగ్జిబిషన్ ప్రాంతం, ఉద్యానవన ప్రదర్శన శాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పూడి హెూల్డింగ్ పాయింట్, నవజీవన్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, సెల్వం, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, జగదీశ్వర్ రెడ్డి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ సునీల్, సీఎంవో నర్మద, ఏవీఎస్వో రాధాకృష్ణ , అర్చకులు బాబు స్వామి, తదితర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బి. ఎల్.ఏ. జాబితా ఇవ్వండి.

**నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్. మౌర్య.**



**నేటి సాక్షి తిరుపతి బాదూరు బాల :** నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను త్వరగా అందజేయాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను వీలైనంత త్వరగా అందజేయాలని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాను 2025 జాబితతో మ్యాపింగ్ చేయగానే 10.7 శాతం ఓటర్లను గుర్తించామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి బీసీ బంద్ కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బీసీలకు 42% శాతం రిజర్వేషన్లపై జరిగిన అన్యాయానికి నిరసనగా నేడు శనివారం బీసీ జేఏసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బంద్ లో పల్లె-పట్నం బంద్ విజయవంతం చేయాలని జరగాలని కోరారు. ఈ బీఆర్ఎస్ నాయకులు కార్యక్రమంలో అన్నబిమోజు నాగార్జున చారి, మట్టపల్లి సైదులు, చిర్ర మల్లయ్య, బాల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి షోయబ్, కనకయ్య, నాగయ్య, పిసికే ప్రసాద్ నాగేశ్వరరావు, రఫీ, నాగార్జున సైదాచారి, ఈశ్వర చారి, నాగరాజు, సత్యనారాయణ, రవి, శీను, కొండారపు బ్రదర్స్, అంజన్ రాజు, చిరంజీవి, పందిరి వేణు, సాయన్న, దోనేటి సైదులు, జంజీరాల నాగరాజు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి జేఏసీ బంద్ కు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు మద్దతు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకులు పాఠశాల యజమాన్యాలు కళాశాల యజమాన్యాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలి బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర కమిటీ మద్దతిచ్చిన నేపథ్యంలో ఈనెల18వ తారీకు జరిగే బిసి జేఏసీ బంద్ కు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తెలియజేస్తూ ఈనెల 18వ తారీకు తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ ను జయప్రదం చేయాలని, ఆ దిశగా బిసి సంఘాలు, ఎస్సీ ఎస్టి సంఘాలు, విద్యావంతులు మేధావులు పాఠశాలల యాజమాన్యాలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అఖిలపక్ష పార్టీలు, ఉపాధ్యాయులు అధ్యాపకులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ పేర్కొన్నారు.

# నేడు కమ్మపల్లిలో వారపు సంత ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని కమ్మపల్లి గ్రామంలో నేడు(శనివారం) వారపు సంతను ప్రారంభించనున్నట్లు తెదేపా చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ కమ్మపల్లి లో రైతులు, గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించి అందరి అభిప్రాయాలు మేరకు రైతులకు తను పండించిన కూరగాయలు,ప్రతి శనివారం సంతను నిర్వహించడానికి రైతులు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సతీష్, ఝాన్సీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమ్య, తెదేపా చిత్తూరు పార్లమెంటు అధికారి ప్రతినిధి చినబాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నీలకంఠ చౌదరి, నాయకులు మధుసూదన్, మునిరత్నం నాయుడు, భక్తవత్సలంనాయుడు, ప్రకాష్, ఆరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
18 అక్టోబర్ 2025


# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం!

- రిపోర్టుల జాప్యంతో రోగుల ఆవేదన
- ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల్లో నిర్లక్ష్యం ముదు-రుతోంది. పరీక్షలు చేసిన రెండు వారాలు గడిచినా రోగులకు రిపోర్టులు అందకపోవడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో రక్తం, మూత్ర నమూనాలు ఇచ్చిన రోగులు, 'ఎప్పుడు రిపోర్టులు వస్తాయో ఎవరికి తెలియదు%ొ% సిబ్బంది ఎవరూ సరైన సమాధానం ఇవ్వడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

### ఆగ్రహానికి దారితీసిన రిపోర్టుల జాప్యం

వైద్య పరీక్షల ఫలితాలు ఆలస్యం కావడంతో చికిత్సలు వాయిదా పడుతున్నాయి. అనేక మంది రోగులు రోజూ ఆసుపత్రికి తిరిగి తిరిగి వస్తున్నా, 'ఇంకా రిపోర్టులు సిద్ధం కాలేదు' అనే సమాధానమే అందుతోంది.ఒక రోగి కుటుంబ సభ్యుడు మాట్లాడుతూ, 'ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యం ఎలా? పరీక్షలు చేయించుకున్నది రెండు వారాలు అవుతోంది. కానీ ఒక్క రిపోర్టు కూడా చేతికి రాలేదు. ఇలా అయితే పేదలకు ఎక్కడ న్యాయం? అని ప్రశ్నించారు.

### టీ-హబ్ ల్యాబ్ సమాధానం - బాధ్యత ఎవరిపై.?

ఇక పరీక్షల బాధ్యత ఉన్న టీ%-%హబ్ మెడికల్ ల్యాబ్ మాత్రం, 'మేము నమూనాలను తీసుకున్న వెంటనే పరీక్షించి ఆసుపత్రికి పంపిస్తున్నాం. రిపోర్టుల జాప్యం మాకు సంబంధం లేదు'అని స్పష్టంచేసింది.దీంతో, బాధ్యత ఎవరిదీ అన్న ప్రశ్న ఆసుపత్రి వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆసుపత్రి ఆర్ఎంవో స్పందించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగింది. రోగుల ప్రాణాలకు సంబంధించిన అంశంలో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం పట్ల స్థానికులు మండిపడుతున్నారు.

### ప్రజల ఆరోగ్యం పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు?

'ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజల ప్రాణ భద్రతకు అడ్డుకట్టగా ఉండాలి కానీ, ఇప్పుడు అవే నిర్లక్ష్యానికి కేంద్రాలుగా మారుతున్నాయి. రోగుల బాధలు ఎవరు వినాలి?' అని..ఆసుపత్రి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని బాధ్యత వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజా ఆసుపత్రులు ప్రజల ప్రాణ రక్షణకు కేంద్రమవ్వాలి కానీ..నిర్లక్ష్యం నాశనానికి దారి తీస్తుంది.!

# తెలంగాణ రాష్ట్ర బందుకు మహా ఎమ్ ఆర్ పి ఎస్ మద్దతు




- ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ
- 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ పార్లమెంట్ లో చట్టం చేయాలి బి సి సంఘాల నాయకులు.
- నేటి బంధును జయప్రదం చేయండి ముదిరాజ్ మహా సభ నాయకులు దొంతుల రమేశ్ ముదిరాజ్.

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గాజులరామారం చౌరస్తా లోని మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జాగ్జీవన్ విగ్రహాల వద్ద బి సి సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్రంలో బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జరగబోయే బందు స్వచ్ఛందంగా అందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. సందర్భంగా మాట్లాడుతూ జనాభాలో 60 శాతం గా ఉన్న బి సి లకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని దీనితో రాజకీయంగా,ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్నామని కావున రేపు జరగబోయే బందుకు ఎస్ సి సంఘాలు తమ సంపూర్ణ మద్దతు తెలిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ, బి సి సంఘాల నాయకులు దొంతుల రమేశ్ ముదిరాజ్, స్థానిక జర్నలిస్ట్ పాండు రంగా, సుంకరి సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవము జరిపించుట కొరకు వినతి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, శ్రీనివాస్ నగర్ కాలనీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో పౌరహక్కుల దినోత్సవము నిర్వహించాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ స్థానిక కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు, సందర్భంగా మాట్లాడుతూ 31-10-2025 నాడు మన శ్రీనివాస్ నగర్ కాలనీ కమిటీ హాల్లో సివిల్ రైట్స్ డే (పౌరహక్కుల దినోత్సవము)నిర్వహించబడును, మూన కాలనీకి ఎమ్ ఆర్ ఓ, జి ఎచ్ ఏం సి డి వై కమిషనర్, జీడిమెట్ల సిఐ, స్థానిక కరెంట్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఏ ఈ, రేషన్ డీలర్ కి సంబంధించిన అధికారులు. హెల్త్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అధికారులు. ట్రాఫిక్ ఎస్ఐ,. ఎస్ సి, ఎస్ టి డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు. మరియు ఇతర అధికారులు కూడా ఈనెల 31 వ తేదీన మన కాలనీ కమిటీ హాల్ కు రావడం జరుగుతుంది. కాబట్టి కాలనీ వాసులందరికి మన డాక్టర్ బి.ఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తరఫున కాలని వాసులందరికీ తమకున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ యొక్క సమస్యలు పరిష్కరించుకోవడానికి వచ్చిన ఈ అవకాశాన్ని అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ తెలియచేశారు.

# కోణార్క్ ఎలక్ట్రానిక్స్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**నేటి సాక్షి :** రోజు మేడ్చల్ నియోజకవర్గం నాగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోణార్క్ ఎలక్ట్రానిక్స్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నల్ల శ్రీకాంత్ గౌడ్, ఈ.రవీందర్, కె.రాకేష్, నల్ల వేణు, నల్ల ప్రసాద్ గౌడ్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.పేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా ఉంటుందని ,సీఎం సహాయనిధి నీ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ,తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ ప్రవీణ్,నాయకులు బైర సంతోష్,లింగాల శ్రీనివాస్,కొంకటి రాములు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు కోసం విద్యార్థులు రోడ్డుపై బైఠాయింపు

బస్సు సమయానికి రాకపోవడంతో విద్యార్థుల కష్టాలు మాత్రం తప్పలే



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 17 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఉన్నటువంటి మద్వార్ గ్రామం మరియు పల్లెగడ్డ గ్రామ విద్యార్థులకు బస్సు ఉన్న కాళ్లనడక మాత్రం తప్పలేదు, సమయానికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకోవడం లేదు కాబట్టి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని మరికల్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు ఉన్నతాధికారులకు తెలియజేసే ప్రయత్నం చేసిన దీన్ని స్పందించడం లేదని విమర్శించారు.కానీ ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి బస్సు సరైన సమయానికి చేరుకునే విధంగా చేయాలని శాంతియుతంగా విద్యార్థులతో నిరసన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.

# శంకర్‌పల్లి గాయత్రి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నేటి సాక్షి శంకర్‌పల్లి: అక్టోబర్ 17:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు లో గల గాయత్రి హాస్పిటల్స్ వారి డా. శ్రీనివాస్ రెడ్డి, డా. అపర్ణ ల ఆధ్వర్యంలో శుక్రవారం సింగాపురం వార్డులో ఉచిత వైద్య శిబిరం జరిగింది. కాలనీవాసులకు ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు చేశారు. అనంతరం వారికి రిపోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అశోక్ ఉన్నారు.

# ధన్వాడ ఎస్సై వివాహ వేడుకల్లో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 17 :** నారాయణపేట జిల్లాలోని దన్వాడ మండలంలో ఎస్సైగా పనిచేస్తున్న రాజశేఖర్ వివాహ వేడుకల్లో శుక్రవారం మండల అఖిలపక్ష నాయకులు హాజరయ్యారు. ధన్వాడ మండలం విలేకరులకు కూడా హాజరయ్యారు.

# 50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తుంటే సివిల్ సప్లై డిపార్ట్మెంట్ సిబ్బంది దాడులు నిర్వహించి 50 క్వింటాళ్ల బియ్యంతో కూడిన బొలెరో వాహనం ను పట్టుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై జి నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బెజ్జరాజు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో పట్టుకున్న సివిల్ సప్లై అధికారి ఏ శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి నరేందర్ రెడ్డి తెలిపారు.